కర్నూలు | నంద్యాల
వార్త
4 సెప్టెంబర్ , 2024 బుధవారం పేజీలు 4


## నాణ్యమైన ఆహార పధార్థాలు విద్యార్థులకు ఇవ్వాలి : జిల్లా కలెక్టర్

**నంద్యాల,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**
డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకం ద్వారా పాఠశాల విద్యార్థులకు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెను ప్రకారం ఆహార పదార్థాలు మొక్కుబడి రీతిలో కాకుండా నాణ్యతతో అంధించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా వంట ఏజెన్సీలను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్పరెన్స్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం అమలులో సాంఘీక సంక్షేమ శాఖాధికారి చింతామణి,డిఈఓ సుధాకర్‌రెడ్డి, పీడీయాట్రిషన్ న్యూట్రిషన్ డాక్టర్లు, మండల విద్యాశాఖాధికారులు,ప్రధానోపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం కమిటీ సెక్రటీలు, వంట ఏజెన్సీలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో సంక్షేమ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం కింద నాణ్యమైన ఆహార పదార్థాలుఅంధించాలని వంట ఏజెన్సీలను ఆదేశించారు. రోజు వారి మెనూ,మన జిల్లాలోని ఆహారపు అలవాట్లకు అనుగుణంగా అందరి అభిప్రాయాలను తీసుకొని వాటిలోని మార్పులు చేర్పులపై నిర్వాహకులకు అవగాహన కల్పించారు. సంక్షేమ హాస్టల్లో వడ్డించే అన్నం మొక్కుబడి రీతిలో వండకుండా సరైన పరిమాణంలో అన్నం వండితే పిల్లలకు ఇబ్బందులు ఉండవన్నారు. కోడిగుడ్డు, రాగి జావా లేదా ముద్ద స్వీట్ పొంగల్ తదితర పోషక పదార్థాలు పిల్లలకు ఇచ్చేందుకు శ్రద్ధ తీసుకోవాలని, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి రోజు తనిఖీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.



## వరద బాదితుల కష్టాలు పంచుకోవడంలో.. బిసి బిజి.. బిజీ..





**నంద్యాల, సెప్టెంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి**
బంగాళాఖాతము ఏర్పడిన అల్పపీడ వల్ల విజయవాడ జలవాడగా మారింది. ఎడతెరపి లేకుండ గత మూడు రోజులుగా కురుస్తున్న కుండ పోత బారీ అతిబారీ వర్షాలకు విజయవాడ, కృష్ణా జలాల్లో జలదిగ్బందులో చిక్కుకున్నాయి. వారికి అదుకోవడానికి ముఖ్యమం త్రి నారాచంద్రబాబు నాయుడు అయన సహచర మంత్రులు నిద్రాహారాలు మాని బాదితులకు సపచర్యలు చేస్తున్నారు. అక్కడ కురుస్తున్న వర్షాలకు వరద గంట గంటకు అదికము అవుతుండగా ఎడిఅర్ఐ బృందాలు ప్రత్యేక విమానాలు, హెలిక్యాప్టర్ల సహయంతో బాదితులకు అదుకుంటున్నారు. పాలు అహార పొట్లాలు మంచి నీరు అందిస్తున్నారు. కొన్ని చోట్ల డ్రోన్‌ల ద్వారా వాటిని సరఫరా చేస్తున్నారు. వరద ఉధృత్రి తగ్గిన చోట రోడ్డు భవనాల శాఖ మంత్రి బాదితులను అదుకునేందుకు ట్రాక్టరును తానే స్వయంగా నడుపుకుంటు అక్కడికి చేరుకునపి వారికి పాలు, మంచి నీరు, అహార పొట్లాలు అందించారు.



## జిల్లాకు ప్రత్యేకంగా డొక్కా సీతమ్మ బడి భోజనం మెనూ రూపకల్పన

**- జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా**

**కర్నూలు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్తః**
రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి అదేశాల మేరకు డొక్కా సీతమ్మ బడి భోజనానికి సంబంధించి జిల్లాలో స్థానిక అలవాట్లు, సాంప్రదాయాలకు అనుగుణంగా నాణ్యత, తగిన పరిమాణం, పోషక విలువలతో కూడిన మెనూను ప్రత్యేకంగా రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం మెనూ రూపకల్పనపై డిప్యూటి డిఈఓలు, మండల విదా ్యధికారులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ మెంబర్లు, హెచ్ఎంలు, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సెక్రెటరీలతో జిల్లా కలెక్టరు వర్కుషాపు నిర్వహించారు. ఈసందర ్బంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం కింద పాఠశాలల విద్యార్థులకు నాణ్యత, సరైన పరిమాణం,



పోషకవిలువలతో కూడిన భోజనాన్ని అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. ఎదిగే వయసులో విద్యార్థులకు సరైన పోషకాహారాన్ని అందిస్తే పిల్లలు ఆరోగ్యంగా ఉండడంతో పాటు చురుగ్గా ఉంటారన్నారు. రాష్ట్ర ముఖ ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి అదేశాల మేరకు స్థానిక అలవాట్లు సాంప్రదాయాలు తదితర అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని జిల్లాకు ప్రతే ్యకంగా మెనూ రూపొందించడం కోసం ఈవర్కుషాపు నిర్వహించడం జరుగుతోంద న్నారు. మెనూలో ఏమేమి మార్పులు చేయాలి అన్న అంశంపై విద్యాశాఖాధి కారులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుల సలహాలు, అభిప్రాయాలు తీసుకు న్నామని తెలిపారు. వారంలో వరుసగా ఐదు రోజులు గుడ్లు కాకుండా వీటికి ప్రత్యా మ్నాయంగా రెండు మూడు రోజులు పాలు, పండ్లు అందిస్తే బాగుంటుందని సూచనలు చేశారని కలెక్టరు తెలిపారు. అలాగే దొండకా యలు జిల్లాలో లభ్యం కాని కారణంగా వాటి స్థానంలో వంకాయ, టమోటా, వంటి స్థానికంగా దొరికే కూరగాయాలు వాడాలని, రాగి జావ స్థానంలో రాగి బిస్కెట్‌లు, సాంబార్ బాత్ బదులు రైస్ మరియు సాంబారు, నాణ్యతతో కూడిన చిక్కీలు, వారంలో ఒకరోజు నాన్‌వేజ్ సా ్నక్స్, శని వారం స్వీట్స్ పొంగలికి బదులుగా సేమియా లేదా శనగపప్పు పాయసం అందించాలని వర్కుషాపులో సూచనలు వచ్చాయని కలెక్టరు తెలిపారు. ఈ మెనూ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తామని కలెక్టరు తెలిపారు. వంట మనషులు మధ్యాహ్న బడి భోజనాన్ని రుచికరంగా తయారుచేసే విధంగా ఉండాలని కలెక్టరు అధికారులకు సూచించారు. వర్కుషాపులో జాయింట్ కలెక్టరు డా.బి నవ్య, అసిస్టెంట్ కలెక్టరు చల్లా కళ్యాణి, డిఈఓ శామ్యూల్, జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి, డిఎంహెచ్ఓ భాస్కర్ రాజు,మండల విద్యాధికారులు, హెచ్ఎంలు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో ఘోర.. అగ్ని ప్రమాదం

**: 85 గొర్రెలు సజీవ దహనం**

**నంద్యాల,సెప్టెంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజక వర్గంలోని పెద్ద కందుకూరులో అగ్ని ప్రమాదం.. 85 గొర్రెలు సజీవదహనం అయ్యాయి. పూర్తి వివరాలోకి వెళ్లితే కుందుకూరు గ్రామంలోని బృందావనం కాలనీలో ప్రమాదవశాత్తు గుడిసె కాలిపోవడంతో అందులోని 85 గొర్రెలు సజీవ దహనం అయ్యాయి.గత రాత్రి 10.30నిమిషాల సమయంలో గొర్రెలకు దోమలు కుట్టకుండా గొర్రెల యజమాని మిట్టపల్లె కృష్ణయ్య పొగ పెట్టడం జరిగింది.దీనితో ప్రమాదవశాత్తు గుడిసె అంటుకుని గుడిసెలో ఉన్న 85గొర్రెలు అగ్నికి అహుతి అయ్యాయి.



## టిడిపి నాయకుడు సాగు చేసిన మామిడి తోటపై.. వైసిపి నాయకుల దౌర్జన్యం..?

**: 5సంవత్సరాల నుంచి సాగు చేసిన 40మామిడి మొక్కలను నరికిన గ్రామ వైసిపి నాయకులు**
**: స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన రైతు బుజ్జి**



**ఆత్మకూరు,సెప్టెంబర్03,ప్రభాతవార్త:**
టిడిపి, వైసిపి నాయకుల మద్య జరుగుతున్న పరస్పర కక్షలతో మంగళవారం మండల పరిధిలోని సిద్దాపురం గ్రామంలో టిడిపి నాయకుడు బుజ్జి సాగు చేసిన మామిడి తోటపై అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కొందరు దౌర్జన్యంగా 5 సంవత్సరాల నుంచి సాగు చేసిన మామిడి తోటలో 40మొక్కలను నరికి వేయడం జరిగిందని రైతు బుజ్జి మీడియా ముందు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామంలో రాజకీయంగా ఎదుర్కొలేక పంట పొలాలపై పడి కక్ష సాదింపుగా గ్రామానికి చెందిన వైసిపి నాయకులు 14 ఎకరాలలో సాగు చేస్తున్న మామిడి తోటను నాశనం చేసే విదంగా దౌర్జన్యం చేస్తున్నారని రైతు బుజ్జి వాపోయారు. ఏదైన సమస్యలుంటే పోలీసుల సమక్షంలో సామరస్యంగా పరిష్కరించుకోవాలి. అయితే మనుషులో వేరే ఉద్దేశ్యం పెట్టుకోని సాగు చేస్తున్న మామిడి మొక్కలను నరకడం ఏమిటని ప్రశ్నించారు. 5 సంవత్సరాల నుంచి సాగు చేస్తున్న మామిడి తోట కాపుకు వచ్చే సమయంలో కొందరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఒర్వలేక మామిడి మొక్కలను నరికి వేయడం జరిగిందన్నారు. ఈ విషయాని స్థానిక పోలీసుస్టేషన్‌లో పిర్యాదు చేసిన్నట్లు టిడిపి నాయకుడు రైతు బుజ్జి విలేకరులకు తెలియజేశారు. నాలాంటి రైతు మరోకరు గ్రామంలో ఇబ్బంది పడకుండా పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకొని వైసిపి దౌర్జన్య దారులపై కేసు నమోదు చేయాలని పోలీసులను కోరారు.

## రైతులకు.. దెబ్బ మీద దెబ్బ..!

- భారీ వర్షాలతో చేతికి వచ్చిన పంట నీటిపాలు
- అప్పులు వర్షాలు లేక ఎండిపోయిన పంటలు
- ఇప్పుడు భారీ వర్షాలతో నీట మునిగిన పంటలు
- తక్షణమే తమను ఆదుకోవాలని రైతులు వేడుకోలు



**పెద్దకడుబూరు,సెప్టెంబరు 3,ప్రభాతవార్త**
ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే దంచి కొట్టిన వర్షాలు..ఆ తర్వాత కొన్ని రోజులు వర్షాలు పడలేదు..ముందు వర్షాలకు కొంతమంది రైతులు పంటలు వేశారు..తీరా వర్షాలు రాకపోవదంతో ముందు వేసిన పంటలో అంతంత మాత్రమే చేతికి రావడంతో తర్వాత వచ్చిన వర్షాలకు రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఆ వర్షాలతో అంతంత మాత్రం పంటలు చేతికి వచ్చినా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చేతికి వచ్చిన పంటలు నిండా నీట మునిగి సగానికి పైగా వాడిపోయి పూత,కాయ రాలిపోవడంతో రైతులు కన్నీరు పెడుతున్నారు. కాస్తో కూస్తో వచ్చిన పంట కూడ నీటిపాలు కావడంతో రైతులకు కష్టాలు తప్పలేదు. పంటలు కోతకు వచ్చే సమయంలో ఇలా ఊహించిన రీతిలో భారీ వర్షాలు కురవడంతో పత్తి,ఉల్లి,సజ్జ తదితర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. పత్తి పంట కాయపై ఉండడంతో మరో వారం రోజుల్లో పత్తి ఇంటికి వచ్చే సమయంలో భారీవర్షాల వల్ల కాయలు కుళ్లిపోయి రాలిపోయాయని అలాగే ఉల్లి పంట తీసి కల్లాల్లో అరబోసుకున్న సమయంలో భారీ వర్షాలు రావడంతో సగం పంట నేలపాలై సగం పంట చేతికి వచ్చిందని అలాగే సజ్జ,కొర్ర పంటలు సైతం చాలా ఎకరాల్లో నేలకొరిగిందని పలుగ్రామాల రైతులు వాపోతున్నారు. రైతులు భూమిని నమ్ముకొని వేసిన పంటలు చేతికి రాకుండానే నేల నీటి పాలయ్యాయని కనీసం తాము పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి రావడం లేదని తమను ప్రభుత్వం ఆదుకోకపోతే అప్పుల ఊబిలోకి కూరుకుపోవాల్సిందేనని పలు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యవసాయ అధికారులు తమ పంటలను పరిశీలించి ఉన్నతాధికారు లకు తక్షణమే నివేదికలు పంపాలన్నారు. రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే నష్టపోయిన రైతులకు కనీసం ఎకరాకు రూ.20 వేలు చొప్పున నష్ట పరిహారం అందేలా ప్రజాప్రతినిధులు,అధికార పార్టీ నాయకులు కృషి చేయాలని ప్రతిపక్ష,వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## 50కోట్ల విలువ చేసే భూములు ఇతరులకు కేటాయింపు..!?

**: అటోనగరులో భూపంచాయతీపై రచ్చ రచ్చ**
**: రెండు వర్గాలుగా చీలిన కమిటి..?**
**: యూనియన్‌లో ముగ్గురికే లబ్దిచేకూరిందా..?**
**: ముఖ్యమంత్రికి.. జిల్లా యస్‌పికి పిర్యాదు**

2లో



**నంద్యాల, సెప్టెంబరు, ప్రభాతవార్త ప్రతినిధి:**
నంద్యాల అటో నగరులో స్థలాలు కోట్లు పలుకుతుండగము అక్కడి భూముల వివాదము రచ్చ రచ్చగా మారి కమిటి సభ్యులు రెండు వర్గాలు విడి పోయిన భూములకు సంబందించి బారీ అవినీతి చోట చేసుకుందని రాష్ట్ర మ్యుమంత్రి,జిల్లా యస్‌పికి పిర్యాదు చేసినట్లు సమాచారము. నంద్యాల జిల్లాలో నేషనల్ హైవేలో ఉన్న అటో నగరును నాడు ఉమ్మడిరాష్ట్ర సమయంలో ముఖ్యమంత్రిగా ప్రస్తుత మఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సమయంలో స్థలాలు కేటాయించారు దానికి నారాచంద్రబాబు అటోనగరని పేరు పెట్టా రు అయితే గతంలో నంద్యాలలో ఉన్న అటోవర్కుర్లకందరికి అక్కడ స్థళలాలు కేటాయించారు.దాని దాదాపు అటో మొబయిల్‌కు సంబందించిన దుఖాణాలు మొత్తం అక్కడకు చేరాయి.నాడు అటోనగరులో కమిటిని ఏర్పాట్లు చేశారు అ కమిటికి ప్రసిడెంట్, సెక్రటరీ,. ట్రెజరర్‌ను కూడా నియమించుకున్నారు. ప్రస్తుము అక్కడున్న భూములు కోట్లు ధర పలుకుతున్నాయి. దీనితో అక్కడి స్థలాలుయు పెద్ద డిమాండు ఏర్పడింది. అయితే అక్కడున్న కమిటిలో రెండు వర్గాలుగా చీలి పోయింది.దీనితో ఒకరిపై మరోకరు అరెపనులు చేసుకుంటున్నారు. అందులో బాగంగా ప్రస్తుత ప్రసిడెంట్, సెక్రటరీ, ట్రెరర్‌లపై పిర్యాలు చేశారు. ఏకంగా రాష్ట్ర ముఖ ్యమంత్రికి జిల్లా యస్‌పికి కూడా కమిటిపై పిరా ్యదు చేస్తు కరపత్రాలు ముద్రించారు. పిర్యాదులో బాగంగా కమిటిలో అమగ్గురు వ్యక్తులు అవి నీతికి పాల్పడుతున్నారని ఒకనాడు అప్పుల ఊబీలో ఉన్నవారు నేడు కోట్లకు పడగ ఎత్తారని పిర్యాదులో పేర్కొన్నారు. మొదటి వ్యక్తికిమునుపు ఎలాంటి అస్తులు లేవనిదాదాపు 7లక్షల అప్పుల్లో ఉండేవారని నేడు దాదాపు 10కోట్లకు పడగ ఎత్తారని అరెపించారు. ఈయన 120సెంట్లలో సెంటు రూ 5లక్షల ప్రకారము 60సెంట్ల భూమి సర్వీసు రోడ్డుతో సహా అమ్మివేవాడని అరోపించారు. అలాగే రెండవ వ్యక్తికి 20 కోట్ల విలువ..

## వరదబాధితుల సహాయార్థం టిజివి గ్రూప్స్ తరుపున రూ.10 లక్షల విరాళం

**- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ టీజీ భరత్**

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్తః**



విజయవాడలో సంభవించిన వరదల నుండి ప్రజలను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల కృషిచేస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. వరదబాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధికి టిజివి గ్రూప్స్ నుండి రూ.10 లక్షలు విరాళం అందజేస్తు న్నట్లు ఆయన ప్రకటించారు. ఇలాంటి సంక్షోభ పరిస్థితుల్లో చిన్న, పెద్ద అని తేడా లేకుండా ఎలాంటి సహాయమైన గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. వరదల నుండి రాష్ట్రాన్ని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ఉదారంగా సహకరించాలని ఆయన కోరారు.

## బ్రిడ్జి మరమత్తులు.. చేపట్టండి..

**- టిడిపి పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ**



**హొళగుంద,సెప్టెంబరు 3,ప్రభాతవార్త**
మండల పరిధిలోని జొన్నగిరి గ్రామ సమీపంలో చిన్న జొన్నగిరికి వెళ్లే రహదారిలో ఇటీవల కురిసిన బ్రిడ్జి ఒకవైపు కుంగిపోవడం జరిగిందని దీంతో ఆ మార్గం గుండా రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉందని ఆ గ్రామ టిడిపి నాయకుడు,బిసి సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చిన్న జొన్నగిరి,రాంపురం గ్రామాలకు వెళ్లే దారిలో బ్రిడ్జి ఒకవైపు కూలిపోయి శిథిలావస్థకు చేరిందన్నారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఏ మాత్రం స్పందించడం లేదని,ప్రమాదాలు జరిగితే అధికారులు స్పందించరా అంటూ అధికారులపై మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు గమనించి జొన్నగిరి వద్ద శిథిలావస్థకు చేరిన బ్రిడ్జి మరమత్తులను చేపట్టాలని ఆయన కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ**

**ఆదోని,సెప్టెంబరు 3,ప్రభాతవార్త**
పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. మంగళవారం పట్టణంలోని 18వ వార్డు నందు మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌కు వెళ్లి మధ్యాహ్న భోజనం,స్కూల్‌లోని సమస్యలను ఆమె తెలుసు కున్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. విద్యార్థులు కూడా బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మనోరమ,కెపి శీను,మాధవ్,విజయ్,చిట్టీ,రాఘవరెడ్డి,భరత్ కుమార్,చిరంజీవి, మధు తదితరులు పాల్గొన్నారు.



## వేంపెంటను సందర్శించిన జిల్లా కలెక్టరు, ఎమ్మెల్యే

**- పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు**



**పాములపాడు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్తః**
పాములపాడు మండలం వేంపెంట గ్రామంలో అతిసారాతో బాధపడుతూ ప్రత్యేక వైద్యశిబిరంలో చికిత్స పొందుతున్న బాధితులను జిల్లా కలెక్టరు రాజకుమారి, నందికోటూ ్కరు ఎమ్మెల్యే జయ సూర్యలు పరామర్శించారు. మంగళ వారం నందికోట్కూరు ఎమ్మెల్యే జయసూర్యతో కలిసి జిల్లా కలెక్టరు రాజకుమారి వేంపెంట గ్రామాన్ని సందరి ్శంచారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టరు వైద్యసిబ్బందిపై అగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో నీటి సరఫరాను నిలిపివేశామని క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. గ్రామంలో అతిసారా బారీనపడి 18 మంది ఆసుపత్రి నుంచి డిశ్చార్జీ అయ్యారని మరో 12 మంది నంద్యాల, కర్నూలు, ఆత్మకూరు, నందికోట్కూరుల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగు పడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేతో చర్చించి తక్షణమే తీసుకోవాల్సిన చర్యలు గ్రామంలో మరోసారి ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా దీర్ఘకాలిక చర్యలు చేపడతామని వెల్లడించారు. ప్రతి కుటుంబానికి శుద్ద జలాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ మనోహర్‌తో తాగునీటి సరఫరాపై చర్చించారు. అతిసారాకు కారణమైన బీసీ కాలనీని సందర్శించి కాలనీ వాసులతో కలెక్టరు మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ దాసు, సర్పంచ్ మాణిక్యమ ్మ, తహశీల్దార్ సుభద్రమ్మ, ఎంపీడిఓ గోపికృష్ణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ విద్యాసాగర్, ఏఈ అనిల్, పశువైద్యాధికారి భాస్కర్, వెలుగు ఏపీఎం అనురాధ, ఎపీఓ విమలమ్మ, పిర్ ఏఈ రాఘవేంద్రప్రసాద్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## తుంగభద్ర జలాశయానికి స్థిరంగా కొనసాగుతున్న ఇన్‌ఫ్లో..

**హాలహర్వి, సెప్టెంబర్03, ప్రభాతవార్త;**
కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతాలకు తాగునీరు, సాగునీరు అందించే తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతుందని డ్యాం అధికారులు తెలిపారు. కర్ణాటక ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలకు తుంగభద్ర జలాశయానికి భారీ వరదనీరు వస్తుందని అధికారులు తెలిపారు. మంగళవారం 30.721 క్యూసెక్కుల నీరు వచ్చిందన్నారు. ప్రస్తుతం జలాశయంలో 99.31 టీఎంసీల నీరు నిల్వ ఉందని టీబీ డ్యాం అధికారులు వెల్లడించారు. తుంగభద్ర జలాశయం నుంచి ఆయా దిగువ కాలువలకు 15.204 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు డ్యాం అధికారులు తెలిపారు.



## వరద సహాయక చర్యల్లో పారిశుద్ధ్య సిబ్బంది

**మద్దికెర,సెప్టెంబరు 3,ప్రభాతవార్త :**





మండల కేంద్రమైన మద్దికెర నందు పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది వరద సహాయక చర్యల్లో పాల్గొనేందుకు వెళుతున్న పారిశుద్ధ్య కార్మికుల వాహనానికి సర్పంచ్ బండారు సుహాసిని పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ విజయవాడలో వర్షం కారణంగా పారిశుద్ధ్య పనులు లోపించడం జరిగిందని ముందుగా తగిన సిబ్బందిని మద్దికెర మండలం నుండి పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మురళీధర్‌రెడ్డి, వార్డుమెంబర్ లక్ష్మీనారాయణ,పంచాయతీ సలహాదారుడు ఆంజనేయులు, తాలూరు వెంకటేశ్వరరెడ్డి,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## 50కోట్ల విలువ చేసే భూములు ఇతరులకు కేటాయింపు..!?

(మొదటి పేజీ తరువాయి ) : చేసే మీటింగు హాలు ఖాళీ స్థలాలు ఉన్నాయని పిర్యాదులో ఆరోపించారు. అలాగే మూడవ వ్యక్తి 10 కోట్ల విలువ చేసే ఫంక్షన్‌హాలుసంపాదించారని పిర్యాదులో ఆరోపించారు.మా ప్లాంట్లు మాకు రిజిస్ట్రేషన్‌చేయించుటకు వీరు ఖర్చులు కింద అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు.ఇప్పకి చాల మందికి రిజిస్ట్రేషన్ చేయించలేదన్నారు. వీరు చేస్తున్న అక్రమాలను ఎవరైన మీరు నోరు మూసుకోండి ఈవిషయాలు ఎవరికైన చెప్పితే మీ ప్రాణాలు తీస్తామని అంటున్నారని పిర్యాదులో ఆరోపించారు.మట్టసంగామీ పనులు మీరు చూసుకోండి అంటు మమ్ములను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కావున వీరిపై విచారణ చేసి నిజమైన పట్టాదారులకు న్యాయం చేయడముతో పాటు ఖాళీగా ఉన్న స్థలాలను స్థలాలు లేని ఎంతో మంది కార్మికులు ఇంకా ఉన్నారని వారికి ఇప్పించిన్యాయం చేయాలని పిర్యాలో పేర్కొన్నారు.

## వేముగోడులో డెంగ్యూ వ్యాధి నిరాధరణ

– నివారణ చర్యలు చేపట్టిన వైద్యశాఖ

**గోనెగండ్ల సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్నమరివీడు గ్రామంలో 46ఏళ్ల మహిళకు డెంగ్యూ వ్యాధి సోకినట్లు జిల్లా మలేరియా అధికారి నూకరాజు తెలిపారు.సమాచారం తెలిసిన వెంటనే స్థానిక వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది నివారణ చర్యలు చేపట్టింది .జిల్లా మలేరియా అధికారి నూకరాజు గ్రామాన్ని సందర్శించారు.వ్యాధి సోకిన రోగి ఇంటి పరిసరాలలో పెరి త్రియం ద్రావణంను పిచికారి చేసి ఈగలు,దోమలు పెరగకుండా ఉండేందుకు గాను నీటి గుంతలు మురుగు నీరు నిలువ లేకుండా చర్యలు తీసుకున్నారు.అలాగే అబాట్ ద్రావణంతో పిచికారి చేశారు.రోగి ఇంట్లో పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకున్నారు.రోగి ఇంట్లో నిలువ ఉన్న నీటిని చల్లి వేశారు.నీరు నిలువ ఉంటే అందులో దోమలు,ఈగలు గుడ్లు పెడతాయిని అందచేత ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రోగి బందువులకు తెలిపారు.అలాగే పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలకు కోరారు.జ్వరం ఇతరత్ర అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్షలు చేయించుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో మలేరియా సబ్‌యూనిట్ అధికారి సాయిబాబా,ఈవోపీఆర్‌డీ నాగేష్,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు,డ్రైనేజి పనులు చేపట్టండి

**గోనెగండ్ల సెప్టెంబరు 3 ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన గోనెగండ్లలోని చాకలి వీది కుంట సందులో సీసీరోడ్డు,డ్రైనేజి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు తెలుపుతున్నారు.గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా కుంట సందు మురుగునీరు,బురదతో నిండిపోయింది.దీనికితోడు ఆదేప్రాంతంలో మృతి చెందిన పంది మృతదేహం నీటిలో కొట్టుకు రావడంతో ఆ ప్రాంతం అంతా దుర్గంధ భరితంగా మారిపోయింది.బురద కుంటలా ఆ ప్రాంతం మారిపోయింది.ముసలివారు మహిళలు దారిలో నడిచేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పలు మార్లు కాలనీ వాసులు పంచాయతీ అధికారులకు సీసీరోడ్డు,డ్రైనేజి వేయాలని కోరినప్పటికి ఫలితం లేకుండా పోయిందని వారు వాపోతున్నారు.ఇప్పటికైన అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ప్రశాంత వాతావరణంలో పండుగ చేసుకుందాం

: సీఐ సుబ్రహ్మణ్యం

**నందికొట్కూరుటౌన్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :**



ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి పండుగను చేసుకుందామని నందికొట్కూరు సర్కిల్ రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని బ్రాహ్మణ కొట్కూరు పోలీసుస్టేషన్‌లో మంగళవారం పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. బ్రాహ్మణకొట్కూరు పోలీసుస్టేషన్ పరిధిలోని అయా గ్రామాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేవారు ఏయే జాగ్రత్తలు తీసుకోవాలి, విగ్రహాల ఏర్పాట్లకు ఎలాంటి అనుమతులు పొందాలి, నిమజ్జన సమయంలో ఎలా వ్యవహరించాలనే విషయాలపై సీఐ క్షుణ్ణంగా వివరించారు. ఎంతో అహ్లాదంగా నిర్వహించే వినాయక చవితి వేడుకలు ఏ ఒక్కరికీ ఇబ్బంది కలిగేలా నిర్వహించరాదని, ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరూ మెచ్చుకునేలా పండుగ నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపాలు, పోలీసులు, పీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిత్యవసరవస్తువుల ధరలు తగ్గించాలంటూ సిపిఐ ఆందోళన

**వెల్దుర్తి,సెప్టెంబర్3,ప్రభాతవార్త :** నిత్యవసరవస్తువుల ధరలు తగ్గించాలంటూ సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ అధ్యక్షతన ఏపి రైతుసంఘం నాయకులు,సిపిఐ నాయకులతో కలిసి స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏపి రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం,సిపిఐ జిల్లా సమితి సభ్యులు కోడుమూరు రాజుతో పాటు స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టపరచాలని,కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేయాలి,పెరిగిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలను తగ్గించాలన్నారు.వీటిని జిఎస్‌టి పరిధిలోకి తీసుకురావాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వభూముల్లో నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం అధ్యక్షకార్యదర్శులు సాంబశివుడు,రాజు,వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి చిలిపిక్రిష్ణ,చిన్న వ్యాపారస్తుల సంఘం నాయకులు రామాంజనేయులు,అనిల్,మినీ ఆటో యూనియన్ నాయకులు రాము,సిపిఐ పట్టణ కార్యదర్శి గిరిబాబు,పట్టణ సహాయకార్యదర్శి చిన్నమాదులు,మహిళలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సార్బీసీ కాలువలో పడి వ్యక్తి గల్లంతు

– కేసు నమోదు



**బనగానపల్లె, సెప్టెంబర్3, ప్రభాతవార్త:** నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామతీర్థం గ్రామం నందు గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ బాషా ప్రమాదవశాత్తూ ఎస్సార్బీసీ కాలువలో పడి కనిపించడంలేదని నందివర్గం ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు 2వ తేది సోమవారం రామతీర్థం గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ బాషా(45) ఎస్సార్బీసీ కాలువలో పడి కనిపించడంలేదని అతని భార్య షేక్ మాసుంబీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా వీరభద్రస్వామి జయంతి ఉత్సవాలు



**ఆలూరు రూరల్, సెప్టెంబర్3, ప్రభాతవార్త:** ఆలూరు కోట వీధిలో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి జయంతి ఉత్సవాలు బెలెహాల్ మల్లికార్జునస్వామి ఆధ్వర్యంలో గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం అమావాస్య నుండి మంగళవారం రాత్రి 10గంటల వరకు కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం కుంకుమార్చన, రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, మహాగ్రహ పూజ నిర్వహించారు. మంగళవారం ఉదయం నుండి వీరభద్రస్వామి పురాణంతోపాటు మధ్యాహ్నం నుంచి రాత్రి 8గంటల వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్ హోటల్ వీరభద్ర గౌడ్, గజేంద్ర, ఈశ్వర్ గౌడ్, ఆనంద్, ఆలయ అర్చకుడు యుగంధర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వినాయకచవితి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

– సిఐ మధుసూధన్‌రావు



**వెల్దుర్తి,సెప్టెంబర్3,ప్రభాతవార్త :** రాబోవు వినాయకచవితి పండుగ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని వెల్దుర్తి సర్కిల్ సిఐ మధుసూధన్‌రావు అన్నారు.స్థానిక సర్కిల్ కార్యాలయంలో మంగళ వారం మండలంలోని అన్ని గ్రామాల గ్రామపెద్దలు, మతపెద్దలు, వినాయక మండపాల నిర్వాహకు లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా సిఐ మాట్లాడుతూ పండుగను పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా ,శాంతియుతంగా పండుగను చేసుకోవాలన్నారు.భక్తిభావంతో అందరు కలిసిమెలిసి ఈ వేడుకలను విజయవంతం చేయాలని,ఇందుకు పోలీసులకు సహకారం అందించాలన్నారు.గతంలో ఉన్న మనస్పర్థలను మనస్సులో ఉంచుకొని గొడవలకు దిగితే ముందస్తుగా తెలుసుకొని వారికి కౌన్సెలింగ్ ఇస్తామన్నారు.యువత వినాయక మంటపాల వద్ద వచ్చే మహిళలకు,భక్తులకు మద్యం తాగి ఇబ్బందులకు గురిచేస్తే ఉపేక్షించేది లేదన్నారు.భారీ శబ్దంతో ఉండే లౌడ్ స్పీకర్లను పెట్టి ఇతర మతస్తుల మనోభావాలు దెబ్బతినేలా వారి పూజాకార్యక్రమాలకు ఆటంకం కలిగిస్తే కఠినచర్యలు తప్పవన్నారు.వినాయక విగ్రహాల నిమజ్జనం ఊరేగింపు రూట్ మ్యాప్‌లను సిఐ,ఎస్సైలు వారితో చర్చించి పరిశీలించారు.నిమజ్జనం ఊరేగింపులో మఫ్టీలో పోలీసులతో, నిఘా కెమెరాలతో బందోబస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎస్సై అశోక్,మండలంలోని ఆయా గ్రామాల గ్రామపెద్దలు,ఆయా పార్టీల నాయకులు,ఆధ్యాత్మిక వేత్తలు,ముస్లిం మైనారిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య జాగ్రత్తలే లక్ష్యం

: గుండెపోటుతో ఇబ్బందిపడుతున్న వాటర్‌మెన్ ప్రసాద్ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

: ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్



**ఆత్మకూరు, సెప్టెంబర్03, ప్రభాతవార్త:** ప్రజా సేవలో నిమగ్నమై ఊరును శుభ్ర పరుస్తూ తమ ప్రాణాలకు ఏమైన పర్వలేదు అంటూ విధి నిర్వహణలో ముందుకు వెళ్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య జాగ్రత్తలపై ప్రత్యేక దృష్టి సారించే విదంగా ముందుంటామని ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్‌లు పేర్కొన్నారు. మంగళవారం అర్ధరాత్రి సమయంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో వాటర్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న మురహరి ప్రసాద్ అనే కార్మికుడికి గుండెపోటు రావడంతో వెంటనే విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్, కోఆప్షన్ సభ్యులు ఆ కార్మికుడికి ఆరోగ్య భరోసా కల్పించేందుకు ప్రభుత్వ వైద్యశాలకు చేరుకున్నారు. అక్కడా వైద్యులతో చర్చించి దాదాపు రూ.40వేలు విలువ చేసే గుండెకు సంబందించిన సూదిని ఉచితంగా వేయించారు. మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు పంపించే విదంగా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ప్రసాద్ ఆరోగ్య జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు బందువులను అడిగి వివరాలను తెలుసుకుంటున్నారు. కర్నూలు ప్రభుత్వ వైద్యాధికారులు అన్ని పరీక్షలు నిర్వహించి ప్రసాద్‌కు అందవలసిన సమయంలో సరైన వైద్యం అందిందని డాక్టరులు కుటుంబ సభ్యులకు చెప్పడంతో మున్సిపల్ కార్మికులు, బందువులు హర్శం వ్యక్తం చేశారు. అర్ధరాత్రి సమయంలో మున్సిపల్ కార్మికులకు ఏ ఆపద వచ్చిన తక్షణమే స్పందించి వారి ఆరోగ్య జాగ్రత్తలు కాపాడే విదంగా అండగా నిలచిన మున్సిపల్ చైర్మన్ మారుఫ్ ఆసియా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్‌కు ప్రసాద్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## శాంతిభద్రతలపై ప్రత్యేకంగా నిఘా



**దేవనకొండ, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** రాయలసీమ జోన్ పరిధిలో శాంతిభద్రతలపై ప్రత్యేక నిఘా ఉంచామని డిఐజి కోయ ప్రవీణ్ అన్నారు. మంగళవారం దేవనకొండ పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరైనా సరే శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. జోన్ పరిధిలో ప్రతిఒక్క ప్రాంతంపై అవగాహన కోసం తాను పర్యటించినట్లు తెలియజేశారు. ప్రతి పోలీస్‌స్టేషన్‌లో మెనూ ప్రకారం సిబ్బంది ఉండేలా చూస్తామన్నారు. వీరివెంట పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య,సిఐ విజయభాస్కర్ పాల్గొన్నారు.

## పంచాయితీ అధికారుల పనితీరుపై అసహనం

–జిల్లా పంచాయితీ అధికారి మంజులవాణి



**బండిఆత్మకూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్తః** మండలంలోని ప్రజాపరిషత్ కార్యాలయం నందు మంగళవారం జిల్లా పంచాయితీ అధికారి మంజు వాణి అన్ని గ్రామాల పంచాయితీ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో పంచాయితీ కార్యదర్శులు పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో అసంపూర్తిగా పారిశుద్ధ్యం, క్లోరినేషన్, డబ్ల్యుపిసి షెడ్ల నిర్వహణ అసంపూర్తిగా ఉందన్నారు. సంతజూటూరు, రామాపురం, చిన్నదేవులాపురం గ్రామాల్లో సంవత్సరం నుంచి పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడం ఏమిటని పంచాయితీ కార్యదర్శులు సుజాత, చౌడయ్యలపై ఆగ్రహించారు. ఈసందర్బంగా జిల్లా అధికారి మాట్లాడుతూ వారంలోపు మీ గ్రామ పంచాయితీల్లో పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసి తనకు రిపోర్టు చేయాలన్నారు. అన్ని పంచాయితీల్లో ఇంటింటికి తిరిగి చెత్త సేకరించాలన్నారు. ఇలా చేయని యెడల అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామ పంచాయితిలో చెత్త సంపద కేంద్రాల్లో వర్మికంపోస్టు తయారుచేయాలని పంచాయితీ కార్యదర్శులు తెలిపారు. వర్మికంపోస్టు తయారుచేయడానికి రైతుల వద్ద నుంచి పేడ కొనుగోలు చేయాలని లేదంటే రైతులు స్వచ్చందంగా పేడను ఇచ్చిన రైతులకు 10 కేజిల వర్మికంపోస్టు ఇస్తామని అవగాహన కల్పించాలన్నారు. వర్షాలకారణంగా మురుగుకాల్వలు పొంగి పారిశుద్ధ్య సమస్యలు తలెత్తే అవకాశాలను నివారించాలన్నారు. తాగునీటి పైపులైన్లను లీకేజిల ద్వారా తాగునీరు కలుషితం కాకుండా తక్షణమే మరమ్మత్తు పనులు చేయాలన్నారు. ట్యాంకులు నింపిన ప్రతిసారి క్లోరినేషన్ చేయాలని, అవసరమైతే సూపర్ క్లోరినేషన్‌చేయాలన్నారు. గ్రామాల్లో తరుచు ఫాగింగ్ చేపట్టి దోమల ద్వారా ప్రబలే వ్యాధులను అరికట్టాలన్నారు. శింగవరం గ్రామంలో పారిశుద్ధ్యం నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన గ్రేడ్-5 పంచాయితీకార్యదర్శి శ్రీకాంత్ పనితీరుపై జిల్లా అధికారి మండిపడ్డారు. కచ్చితంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అదేశించారు. అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్యం క్లోరినేషన్, చెత్త సంపద కేంద్రాల నిర్వహణ, తాగునీరు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే షోకాజ్ నోటీసులు అందజేస్తామని తెలిపారు. అనంతరం జిసిపాలెం గ్రామంలో చెత్తసంపద కేంద్రాన్ని తనిఖీ చేశారు ఈకార్యక్రమంలో ఎంపీడిఓ వాసుదేవ గుప్తా, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ లక్ష్మీనరసింహా, అన్నిగ్రామ పంచాయితీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకుందాం...

– డీఐజీ ప్రవీణ్, ఎమ్మెల్యే పార్థసారథి



**ఆదోనిటౌన్, సెప్టెంబర్03, ప్రభాతవార్త;** ఈనెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరిగే గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరనంలో జరుపుకోవాలని ఎమ్మెల్యే పార్థసారథి, డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో పీస్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి ఆయాశాఖల అధికారులు, ఆయా మతస్థులు, గణేష్ ఉత్సవకమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ,డీఐజీ మాట్లాడారు. పట్టణ, గ్రామాల్లో ఎక్కడైనా మండపంలో గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టిస్తే మండప నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. 11వ తేదీన నిమజ్జనోత్సవంలో త్వరగా విగ్రహాలను తరలించేవిధంగా ప్రతిఒక్క మండపం నిర్వాహకుడు సహకరించాలన్నారు. విగ్రహాలను త్వరగా తరలిస్తే చుట్టుపక్కల గ్రామస్తులు, పట్టణ ప్రజలు చూడడానికి వస్తారని, ఆలస్యమైతే అందరూ ఇంటికి వెళ్తారన్నారు. 7 నుంచి 11వ తేదీ వరకు జరిగే ఉత్సవాలకు విద్యుత్ కోతలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని, పట్టణ, గ్రామాల్లో గుంతలు ఉన్నచోట ప్యాచ్ వర్క్‌లు త్వరగా చేపట్టాలన్నారు. సంబంధిత అధికారులంతా నిమజ్జనోత్సవం రోజున అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరికీ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అలాగే భారీ పోలీసు బందోబస్తు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, డీయస్పీ సోమన్న, ట్రైనీ డీయస్పీ ధీరజ్, సీఐలు శ్రీరామ్, సూర్యమోహన్‌రావు, రామలింగప్ప, నల్లన్న, ఎస్ఐలు, సిబ్బంది, గణేష్ ఉత్సవకమిటీ సభ్యులు, ప్రముఖులు, ఆయా మతస్థులు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## వేదావతి నది నుండి ఇసుకకు అనుమతి ఇవ్వండి

**హొళగుంద,సెప్టెంబరు 3,ప్రభాతవార్త :** వేదావతి నది నుండి ఇసుకకు అనుమతి ఇవ్వాలని ఎంపిపి నూర్జహాన్ జిల్లా కలెక్టర్ రంజిత్‌భాషాను కోరారు. మంగళవారం కర్నూలులోని కలెక్టరేట్ కార్యాలయానికి మండలంలోని సమస్యలను అర్జీ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా ఎంపిపి నూర్జహాన్ మాట్లాడుతూ మండలంలో చాలామంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నాయని ఇసుక లేకపోవడంతో వారికి పనిలేకుండాపోయిందన్నారు. అలాగే గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజిఎస్ ద్వారా రూ.3కోట్ల నిధులు గ్రామాల్లో సిసిరోడ్లు,డ్రైనేజీ కాలువలకు మంజూరయ్యాయని ఇసుక లేక పనులు ప్రారంభం కావడం లేదన్నారు. 17 గ్రామపంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అయ్యాయని ఇసుక ఆయా గ్రామాల్లో పనులు నిలిచిపోయాయన్నారు. కావున తక్షణమే మండల ప్రజాప్రతినిధులు ప్రజలపై దయచూపి స్టీమ్-4కింద గతంలో ఏవిధంగా అనుమతి ఇచ్చారో అదేవిధంగా వేదావతి నది ద్వారా ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రంజిత్‌భాషాను ఆమె కోరారు. స్పందించిన కలెక్టర్ త్వరలోనే హొళగుంద మండలానికి ఇసుక సరఫరా అయ్యేవిధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా డిపిఓ నాగరాజునాయుడును కలిసి 17పంచాయతీలకు గాను కేవలం ఇద్దరు మాత్రమే పంచాయతీ కార్యదర్శులు ఉన్నారని మిగతా పంచాయతీలకు కార్యదర్శులు లేరని కావున పంచాయతీ కార్యదర్శులను నియమించాలని అలాగే సచివాలయ సిబ్బంది,డిజిటల్,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,సంక్షేమ,విద్య సహాయకులు,మహిళా పోలీసులు,గ్రామ సర్వేయర్లు,గ్రామ రెవెన్యూ అధికారులు,ఏఆర్‌ఎఫ్ గ్రూపు,వెటర్నరీ,వ్యవసాయ సహాయకులు మాకు కావాలని నాగరాజు నాయుడును కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తనయుడు ఈసా,నూరుల్లా,అశోక్,ఎంపిటిసి మల్లయ్య తదితరులున్నారు.

## బహుమతులు పంపిణీ

**పెద్దకడుబూరు,సెప్టెంబరు 3,ప్రభాతవార్త :** పెద్దకడుబూరు మండల పరిధిలోని నౌలకల్ గ్రామంలో జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్బంగా మంగళవారం మండల నాయకులు రాజు,గోవిందుల ఆధ్వర్యంలో విద్యార్థులతో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా రాజు,గోవింద్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు విద్యార్థులతో కలిసి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులతో కేక్ కట్ చేయించి అనంతరం విద్యార్థులకు పెన్నులు,కలర్ పెన్సిళ్లు,విద్యార్థులకు అవసరం నిమిత్తం కొన్ని వస్తువులు పంపిణీ చేశామన్నారు. అలాగే పవన్‌కళ్యాణ్ ప్రకృతి ప్రేమికులని అందుకోసమే ఆయన అటవీ,వన్యప్రాణి రక్షణ శాఖలను తీసుకున్నారని గుర్తు చేశారు. అలాగే పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యులకు ప్రకృతి పట్ల ప్రేమని చూపాలన్నారు. ప్రకృతికి మనం ఏమి ఇస్తే అది మనకు తిరిగి ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గోపాల్,బాబు,పవన్,సురేష్,మణికంఠ,పాఠశాల సిబ్బంది తదితరులున్నారు.

## సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది..!

– పట్టించుకోని అధికారులు

**హొళగుంద,సెప్టెంబరు 3,ప్రభాతవార్త :** హొళగుంద మండలంలోని ఆయా గ్రామాల్లో కొంతమంది సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించడం లేదని మండల తెదేపా యువ నాయకుడు,మాజీ మండల కన్వినర్ వీరన్నగౌడ్,రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ కొన్ని గ్రామాల్లో సచివాలయ సిబ్బంది అసలు వెళ్లడం లేదని ఏవైన పనులుంటే రైతులు మండల కేంద్రమైన హొళగుందకు రావాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయాలకు సచివాలయ సిబ్బంది తూట్లు పొడుస్తున్నారని మండిపడ్డారు. రైతులు పనినిమిత్తం సచివాలయానికి వస్తే సచివాలయంలో ఎవరూ లేకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారన్నారు. ప్రజలు,రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండ చూసుకోవాల్సిన భాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందన్నారు. కొంతమంది సచివాలయ సిబ్బంది ఇంకా వైకాపా పాలనలో ఉన్నామని అనుకుంటున్నారని ఇప్పటికైనా కళ్లు తెరిచి తమ విధులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు. టిడిపి ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండ సచివాలయ సిబ్బంది తమ పనితీరు మార్చుకుని ప్రజలు,రైతులకు సేవలందించాలన్నారు.

## ప్రశాంతంగా వినాయక చవితి పండగను జరుపుకుందాం

– నిమజ్జన సమయంలో డీజేలకు అనుమతి లేదు – పాణ్యం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి

**గడివేముల, సెప్టెంబర్03, ప్రభాతవార్త;** ప్రశాంతంగా వినాయక చవితి పండగను జరుపుకుందామని పాణ్యం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారంనాడు మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి పండగ సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులతో గడివేముల పోలీస్‌స్టేషన్ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతిఒక్కరూ అన్నదమ్ముల లాగా ఒకరినొకరు కలిసిమెలిసి పండగలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. వినాయక చవితి పండగను కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. అలాగే విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పక తీసుకోవాలన్నారు. నిమజ్జనం అయ్యేంతవరకు బాధ్యతగా పోలీసులకు సహకరించాలని సూచించారు. ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు పోలీసులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, నాగార్జునుడు, రామలింగారెడ్డి, కానిస్టేబుళ్లు చెన్నయ్య, హిమాంసాహెబ్, రామకృష్ణ, రామాచారి, మహిళా పోలీసు జ్యోతి పాల్గొన్నారు.

## జొన్నగిరిలో వైభవంగా శ్రీకృష్ణుడి ప్రతిమ ఊరేగింపు

**తుగ్గలి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త**

మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో త్రైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక జొన్నగిరి కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ భగవానుడి ఊరేగింపు కార్యక్రమం దిగ్విజయంగా మంగళవారం కృష్ణాష్టమి వేడుకలు ముగిశాయి. ఆగస్టు 26న సోమవారం జొన్నగిరిలో మెయిన్ బజార్ వద్ద వేదిక నిర్మించి,శ్రీకృష్ణుడి ప్రతిమను కొలువు తీర్చిస్వామి వారికి ప్రతిరోజు ఉదయం,సాయంత్రం జ్ఞాన రీత్య నిత్య పూజలు భగవద్గీత శ్లోక పారాయణం చేసి 9వ రోజున మంగళవారం గ్రామంలో శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో ఎంతోమంది భక్తులు పాల్గొని తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జొన్నగిరి కమిటీ అధ్యక్షుడు, సభ్యులు అశోక్,దేవేంద్ర,రంగస్వామి,నవీ సాహెబ్ పాల్గొన్నారు.

## వర్షలతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

**ఆత్మకూరు, సెప్టెంబర్03, ప్రభాతవార్త:**

వర్షాకాలంలో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించే విదంగా చొరవ తీసుకోవాలని ఎపి రైతు సంఘం ఆత్మకూరు తాలుక కార్యదర్శి కేతం వెంకటశివుడు, సిపిఐ తాలుక కార్యదర్శి ప్రతాప్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆత్మకూరు మండలపరిధిలో గ్రామీణ ప్రాంతాలలో రైతన్నలు సాగు చేసిన పంట పొలాలు మొత్తం భారీ వర్షాలకు పెద్దఎత్తున్న నష్టం వాటిల్లిందని తెలియజేశారు. వడ్లరామాపురం, కురుకుంద, బాపనంతాపురం, నల్లకాల్వ, కొట్టాలచెరువు గ్రామాలలో రైతులు సాగుచేసిన పంట నీటి మునిగిందని వివరించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులకు నష్టపరిహారం చెల్లించే విదంగా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తాలుక నాయకులు బీసన్న, ఏఐటియుసి కెజి రోడ్డు హమాలీ యూనియన్ నాయకులు జాకీర్, షేక్షావలి, ఖాదర్‌వలి, అమీర్, హబీబ్, తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం చేయండి... చూపును ప్రసాదించండి

**కొత్తపల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్తః** ప్రతిఒక్కరు నేత్రదానం చేసి అంధులకు చూపును ప్రసాదించాలని ఎంపీడిఓ మేరి, వైద్యాధికారి మొహమ్మద్ బేగ్‌లు అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పంచేన్ద్రియానమ్ నయనం ప్రదానం అంటూ ప్రతిఒక్కరు నేత్రదానం చేసి దృష్టిలోపం ఉన్నవారికి నేత్ర జ్యోతిని వెలిగించాలని పిలుపునిచ్చారు. కొత్తపల్లి మండలం పాలెం చెరువు గూడెం ప్రభుత్వ గిరిజన ఉన్నత పాఠశాల నందు ఆగస్టు 25వ తేది నుంచి సెప్టెంబర్ 8వ తేది వరకు నిర్వహించు జాతీయ నేత్రదాన వారోత్సవాలలో భాగంగా నేత్రదానం ప్రాముఖ్యత, దృష్టిలోపాలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి కంటి వైద్యాధికారి షేక్‌షావలి వివరించారు. అనంతరం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్యాధికారి మొహమ్మద్ బేగ్ మాట్లాడుతూ సాధారణ లేదా దురదృష్టశాత్తు వ్యక్తి మరణిస్తే ఆరు గంటల్లోపు కంటి బ్యాంకు వారికి తెలియజేయడంతో వైద్యాధికారి దానకర్త ఇంటికి వెళ్లికి స్టేరైల్ పద్ధతి ద్వారా కళ్ళను బయటకు తీస్తారని ముఖంపై ఎలాంటి మచ్చపడడం, వికృతంగా మారడం ఉండదని తెలిపారు. ఈకార్యక్రమంలో టీజీ సూపర్‌వైజర్ చెరుకు రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ శ్రీరాములు, సరిత, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 15 లోగ ఈపంట నమోదు చేసుకోవాలి

–ఏఓ పవన్ కుమార్

**వెలుగోడు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్తః** వెలుగోడు మండల స్థానిక రైతు సేవ కేంద్రం నందు ఖరీఫ్ ఈపంట నమోదు చేసుకున్న రైతులకు ఈకెవైసీ ప్రక్రియ పరిశీలించిన ఏఓ పవన్ కుమార్ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో ఏ సర్వే నంబరు పరిధిలో ఏ రకం పంటను ఎంత విస్తీర్ణంలో సాగుచేస్తున్నారో వివరాలు సెప్టెంబర్ 15లోగ ఈపంట నమోదు చేసుకోవాలని ఏఓ రైతులకు తెలిపారు. నమోదైన వివరాలతో సరిపోల్చుకుని జియో కో ఆర్డినెట్స్ సహా పంటల ఫోటోలు తీసి రైతు సేవా కేంద్రం సిబ్బంది అప్లోడ్ చేసిన అనంతరం యాప్లో నమోదు చేసిన వివరాలన్ని తెలియజేసి రైతు వేలిముద్ర (మీ పంట తెలుసుకోండి-ఈకేవైసి) తీసుకోగానే యాప్ ద్వారా సంబంధిత ఫోన్ నంబరుకు డిజిటల్ రసీదు జారీచేస్తామని ఏఓ పవన్ తెలిపారు. విఏఏ/విహెచ్ఏ, విఆర్వో వేలిముద్రలు వేసిన తరువాత పంట నమోదు ప్రక్రియ పూర్తికాగానే రైతుకు బౌతిక రసీదు అందజేస్తారు. పంటసాగు హక్కు పత్రం (సీసీఆర్సీ) కలిగిన రైతులతో పాటు సీసీఆర్సీ కార్డు లేని రైతుల వివరాలను కూడ నమోదు చేసుకోవచ్చని ఏఓ తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఓతో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామకృష్ణ, నాగమణి, స్థానిక రైతులు పలువురు పాల్గొన్నారు.

## అధిక వర్షాలతో దెబ్బతిన్న మొక్కజొన్న పంట పరిశీలన

: డివిజన్ వ్యవసాయశాఖ సహాయ అధికారి ఆంజనేయ

: టిడిపి మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి



**ఆత్మకూరు, సెప్టెంబర్03, ప్రభాతవార్త:** గత ఐదు రోజుల క్రితం ఆత్మకూరు మండల పరిధిలో భారీ వర్షాలతో నష్టపోయిన రైతన్నల పంట పొలాలలో సాగు చేసిన మొక్కజొన్న పంటను పరిశీలన చేయడం జరిగిందని ఆత్మకూరు డివిజన్ వ్యవసాయ సహాయ అధికారి ఆంజనేయ, మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డిలు మంగళ వారం మండల పరిధిలోని వడ్లరామాపురం, కురుకుంద, కొట్టాలచెరువు గ్రామాలలో పంటలను పరిశీలన చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో మండల నష్టపోయిన పంట పొలాలను పరిశీలన చేసి జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు పంపించే విదంగా పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా రైతన్నలు సాగు చేసిన మొక్కజొన్న పంటలో నష్టపోయిన రైతులకు పరిహారం అందే విదంగా ప్రత్యేక చొరవ తీసుకుంటామన్నారు. ప్రస్తుతం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఖరీప్ సిజన్‌లో సాగు చేసిన రైతన్నల పంటలను అంచన వేసే విదంగా వ్యవసాయశాఖ అధికారులు ప్రణాళికలు సిద్దంగా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ విస్తీర్ణ అధికారులు, ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు, తదితరులు పాల్గోన్నారు.

## జాతీయ లోక్‌అదాలత్‌ని సద్వినియోగం చేసుకోవాలి

– పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎంఎస్ భారతి

**పత్తికొండ, సెప్టెంబరు 3, ప్రభాతవార్త**

ఈ నెల 14న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎంఎస్ భారతి తెలిపారు. మంగళవారం పత్తికొండ కోర్టులో మండల న్యాయ సేవాధికారి కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ దేశంలోని వివిధ కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులను దృష్టిలో ఉంచుకుని భారత సర్వోన్నత న్యాయస్థానం(సుప్రీం కోర్టు) 1987లో జాతీయ లోక్ అదాలత్ ఏర్పాటు చేసిందన్నారు. ఈ లోక్ అదాలత్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న కేసులను మరియు కోర్టులో వ్యాజ్యానికి ముందు దశలో ఉన్న కేసులను పరిష్కరించేందుకు ఉపయోగపడుతుందన్నారు. చాలారోజుల నుండి ఉన్న ఆస్తి తగాదాలు,ప్రోనోట్,చెక్ బౌన్స్‌తో పాటు పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. ప్రతి మూడు నెలలకోసారి జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో చాలా కేసులు పరిష్కారానికి వచ్చాయని తెలిపారు. రాజీ మార్గమే రాజమార్గమని కక్షిదారులు లోక్ అదాలత్‌ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి సమాచారం కోసం కక్షిదారులు న్యాయవాదులను లేదా పోలీస్‌స్టేషన్‌లో పోలీసులను సంప్రదించి తెలుసుకోవచ్చని తెలిపారు.

# సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలి

**- నందికోట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి**



**పాములపాడు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** వేంపెంట గ్రామంలో అతిసారా వంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని నందికోట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి అన్నారు. మంగళవారం వేంపెంట గ్రామాన్ని సందర్శించి వైద్యశిబిరంలో చికిత్స పొందుతున్న అతిసారా బాధితులను పరామర్శించి బ్రెడ్లు పంపిణి చేశారు. ఈసందర్భంగా లబ్బి వెంకటస్వామి మాట్లాడుతూ గ్రామంలో అతిసారా వ్యాప్తి చెందడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని తెలిపారు. గ్రామానికి చెందిన బోయ లక్ష్మీదేవి అతిసారా వ్యాధితో మృతిచెందడం బాధకరమని ప్రభుత్వం తక్షణమే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామస్థులు భయాందోళన చెందవద్దని ధైర్యంగా ఉండాలని సూచించారు. అధికారులు నిబద్ధతతో పనిచేస్తే ఇలాంటి సమస్యలు రావని పేర్కొన్నారు. ప్రభుత్వం గ్రామాన్ని అన్నివిధాల అదుకోవాలని కోరారు. వెలుగోడు జలాశయం నుండి పైపులైన్ ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టరును కోరామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల వసతి గృహా సంక్షేమ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

నందికొట్కూరు,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త: వసతి గృహాలలో ఉన్న విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డివిజన్ సహాయ బి.సి.సంక్షేమ అధికారి కె.లక్ష్మీదేవి తెలిపారు. మంగళవారం నందికొట్కూరు బాలుర వసతి గృహంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతు వర్షాకాలం కావడంతో కాచిన నీటిని ఇవ్వాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, 10 తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలని, విద్యార్థులకు మెను ప్రకారం ఇవ్వాలని, ప్రతి నెల విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించాలని ఆమె సూచించారు. నందికొట్కూరు, గడివేముల, కొత్తపల్లి, బండి ఆత్మకూరు,ఆత్మకూరు, బ్రాహ్మణకొట్కూరు, వసతి గృహాల అధికారులు మహేశ్వరుడు, శ్రీనువాస నాయక్, గంగాధర్‌గౌడ్, వెంకటపతి, షబ్బీర్‌బాష, ఎల్లమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## వరుసగా కురుస్తున్న వానలకు దెబ్బతిన్న పంట పొలాలపై అధికారుల పరిశీలన



**కోడుమూరు,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** వరుసగా కురుస్తున్న వానలకు దెబ్బతిన్న పంట పొలాలపై కోడుమూరు మండల వ్యవసాయ అధికారుల బృందం మంగళవారం పరిశీలించారు. అధిక వర్షాలకు సాగు చేసిన పంటలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ రైతులకు సూచించారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటలల్లో ఇప్పటికే కొర్ర పంటలు చేతికొచ్చాయని, వాటిని రైతులు ఇప్పటికే 50 శాతం వరకు కోత పనులు చేపట్టారన్నారు. అంతే గాక ఈ వానలకు కంది,పత్తి పంటలకు ఎలాంటి నష్టం వాటిల్లే పరిస్థితులు కానరాలేదన్నారు. ఈ పంటలకు ఆశించే చీడ పురుగుల నివారణకు అవసరమైన సమగ్ర సశ్యరక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుతం కురుస్తున్న వానలకు దెబ్బతినే పంటలపై తమ సిబ్బంది గ్రామాలను తిరిగి పంట నష్టాలను గుర్తించే పనుల్లో ఉన్నారన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టంపై ప్రజాభిప్రాయాన్ని కోరిన పార్లమెంటరీ కమిటీ

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** వక్ఫ్ సవరణ చట్టంపై ప్రజాభిప్రాయాన్ని పార్లమెంటు కమిటీ కోరింది. ప్రతిఒక్కరు సెప్టెంబర్ 10లోపు తమ అభిప్రాయాలను పంపాలని ప్రస్తుతం ఉన్న వక్ఫ్ చట్టం వల్ల ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయి. ఈచట్టాన్ని సవరించకపోతే భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తుతాయి వంటి మన ఆలోచనలను, అభిప్రాయాలను ఇంగ్లీషులోనే జాయింట్ సెక్రెటరీ, లోక్‌సభ సెక్రెటరియేట్ 440,పార్లమెంటు హౌస్, న్యూఢిల్లీ 110001 పంపవచ్చు, ఫ్యాక్స్ నం.011-2301 7708 లేదా ఇమెయిల్ చేయండి. పోస్ట్ ద్వారా పంపే అభిప్రాయాలకు అధిక ప్రాధాన్యత వుంటుందన్నారు.

## ప్రజలకు భద్రత ఎల్ఐసీతోనే..

**- వరల్డ్ నంబర్ స్ట్రాంగ్ ఇన్సూరెన్స్ జీవితబీమా ఎల్ఐసీ మాత్రమే....**
**- ఆదోని డీయస్పీ సోమన్న, ఆదోని బ్రాంచి సీనియర్ మేనేజర్ బి.మణెప్ప**
**- కొనసాగుతున్న 68వ ఎల్ఐజీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



**ఆదోనిలీగల్, సెప్టెంబర్03, ప్రభాతవార్త;** భారతదేశంలోనే గాక వరల్డ్ నంబర్‌వన్ స్ట్రాంగ్ జీవితబీమా ఏదైనా ఉందంటే సెంట్రల్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎల్ఐసీ మాత్రమేనని, ఇది కూడా వరల్డ్ నంబర్ వన్ స్ట్రాంగ్ ఇన్సూరెన్స్ జీవితబీమా కంపెనీగా మనుగడ సాగిస్తుందని ఆదోని డీయస్పీ సోమన్న, ఆదోని బ్రాంచి సీనియర్ మేనేజర్ బి.మణెప్ప, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ కె.ఖాజామోద్దీన్ అన్నారు. ఆదోని ఎల్ఐసీ బ్రాంచి కార్యాలయంలో 68వ వ్యవస్థాపక అవిర్భావ దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఎల్ఐసీ వ్యవస్థాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జీవిత బీమా గురించి కస్టమర్లకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1956 సంవత్సరంలో చట్టరీత్యా ఏర్పాటు చేసిన ఎల్ఐసీ దేశవ్యాప్తంగా 3,92,973 పాలసీలతో 69.91 శాతంలో శరవేగంగా దూసుకెళ్లి మార్చి 25 20024 సంవత్సరంలో బ్రాండ్‌గా అవార్డు లభించిందన్నారు. ప్రస్తుతం కడప జోన్ పరిధిలో ఆదోని కూడా ముందంజలో సాగుతోందన్నారు. గత సంవత్సరం ఆరు కొత్త పాలసీలు కస్టమర్లకు నచ్చేవిధంగా రూపొందించడం జరిగిందన్నారు. నంబర్ వన్ జీవన్ ఉత్సవ్, అమృత్‌బాల్, జీవన్‌ధారణ్, జీవన్‌కిరణ్, ధనవృద్ధీ లాంటివి ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. క్లెయిమ్‌ల పరిష్కారంలో 98 శాతం పరిష్కారం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఎస్.లక్ష్మినరసింహుడు, శేషపతిరావు, నాగభూషణం, రంగప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## కోడుమూరు సింగిల్ విండో స్థానం కోసం పోటీ పడుతున్న తెలుగు తమ్ముళ్లు

**- మంత్రి నారా లోకేష్‌కు వినతి**

**కోడుమూరు,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేందుకు పచ్చజెండా ఊపుతున్నట్లు సర్వత్రావ్యక్తం అయిన విషయం తెలిసిందే. ఈ మేరకు కోడుమూరు సింగిల్ విండో స్థానం కోసం కోడుమూరు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు సినియర్ తెలుగు తమ్ముళ్లు పోటీ పడుతున్నట్లు సమాచారం. ఎంతో కాలం నుంచి పార్టీ కోసం పనిచేసిన వారు కోడుమూరు సొసైటీ స్థానంను తనకే దక్కాలనే ఆలోచనతో ఇప్పటికే పలుమారులు జిల్లా,కోడుమూరు నియోజకవర్గ స్థాయిలో కీలకంగా ఉన్న నేతల దృష్టికి తీసుకుపోయినట్లు తెలిసింది. అంతే గాక మరి కొందరు ఈ విషయంపై రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు వినతి పత్రంను అందజేసినట్లు సమాచారం. ఏది ఎమైన రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం సహకారం సంఘాలకు, సాగు నీటి సంఘాలతో పాటు నామినేటెడ్ పదవుల భర్తీపై త్వరలో పూర్తి చేసే ఆలోచనల్లో నిమగ్నమైంది. ఈ స్థానాలకు నియామకాలను భర్తి చేసి మరో ఏడాదిలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల సమయానికల్లా కూటమి పార్టీలను మరింత బలోపేతం చేసుకొని గ్రామ స్థాయిలో కూడా స్థానిక సంస్థలను కైవసం చేసుకునే దిశలో అడుగులు వేసేందుకు సర్వం సిద్ధం చేసుకునే ఆలోచనల్లో ఉందనే విషయం తెలిసిందే. అందుకే కూటమి పార్టీలల్లో ఉన్న చోటా మోటా నాయకులంతా ఎవరికి వారు నామినేటెడ్ స్థానాలకు వారి వారి తరహాలో అధినేతల దగ్గర ప్రయాత్నాలు సాగిస్తున్నట్లు సమాచారం.

## కిడ్నాపర్లపై రౌడీ సీటర్లుగా నమోదు చేసిన ఎస్.ఐ



**గూడూరు,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** గత నెల గూడూరులో బంగారు వ్యాపారి దమాం వెంకటేశ్వర్లును కిడ్నాప్‌కు గురి చేసిన పొన్నకల్ గ్రామానికి చెందిన బోయ కిందయ్య, పెద్దపాడు గ్రామానికి చెందిన గాండ్ల నరసింహుడు,కర్నూలు ఒన్‌టౌన్‌కి చెందిన కటిక మహబుబ్ భాష అనే ముద్దాయిలపై రౌడీ సీటర్లుగా నమోదు చేసినట్లు ఎస్.ఐ పి.తిమ్మయ్య తెలిపారు. జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఇచ్చిన ఆదేశాల మేరకు తాము కిడ్నాపర్లపై రౌడీ సీటర్లుగా నమోదు చేశామన్నారు. గూడూరు మండల పరిధిలో నేర ప్రవృత్తిని కొనసాగించే వారంతా పద్దతిని మార్చుకోవాలని, అదే వృత్తిని కొనసాగించే వారు ఎంతటివారైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా ప్రజలకు శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. జూదం,మట్కా,గుట్కా,క్రికెట్ బెట్టింగ్‌లను నిర్వహించే వారిపై పోలీసు నిఘా ఉంచామన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై తాను ఉక్కుపాదం మోపుతామన్నారు. అదే విధంగా గూడూరు పాతబస్టాండులో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వీటిపై త్వరలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఒప్పంద జీఓలు ఇవ్వాలి..

**హొళగుంద,సెప్టెంబరు 3,ప్రభాతవార్త :** ఒప్పంద జీఓలు ఇవ్వాలని మరియు కలకత్తా మెడికో విద్యార్థినిపై జరిగిన అత్యాచారం,హత్య సంఘటనకు సంబంధించిన నింధితులను వెంటనే శిక్షించాలని ఏపి ఆశావర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించి అనంతరం ప్రాథమిక వైద్యాధికారి న్యూటన్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు,వెంకటేష్,ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు సాలోమీలు మాట్లాడుతూ ప్రభుత్వం ఆశావర్కర్లపై పనిభారం పెంచుతుంది తప్ప ఆశావర్కర్లకు వేతనాలు పెంచడం లేదని వారితో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుందని వారు విమర్శించారు. ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని గత ప్రభుత్వంలో ఆందోళన నిర్వహిస్తే ప్రభుత్వం దిగివచ్చి ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించడానికి యూనియన్‌తో చర్చలు జరిపి ఒప్పందం కుదుర్చుకుందన్నారు. ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పంద జీఓలను వెంటనే ఇవ్వాలని,60సం॥లు దాటిన వారిని జీఓలు ఇచ్చేవరకు రిటైర్మెంట్ చేయరాదని,కలకత్తా మెడికో విద్యార్థిపై జరిగిన అత్యాచారం,హత్య ఘటనపై నింధితులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్ఠి కృషితోనే గణేష్ ఉత్సవాలు విజయవంతం

**- తహసీల్దార్ బత్తుల నారాయణరెడ్డి సీఐ కృష్ణయ్య యాదవ్**



**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్3, ప్రభాతవార్త:** సమిష్ఠి కృషితోనే గణేష్ ఉత్సవాలు విజయవంతం అవుతాయని బనగానపల్లె మండల తహసీల్దార్ బత్తుల నారాయణరెడ్డి, బనగానపల్లె అర్బన్ సీఐ కృష్ణయ్య యాదవ్‌లు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్, సీఐ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో, భక్తులతో, పట్టణ ప్రజలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ మేరకు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే గణేష్ ఉత్సవాలను నిర్విఘ్నంగా విజయవంతం కావడానికి ప్రజల సహకారంతోపాటు అన్ని శాఖలకు సంబంధించిన ప్రభుత్వ అధికారుల సహకారం కూడా ఎంతో అవసరమని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా టంగుటూరు శీనయ్య మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి వరద ప్రాంతాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు సహాయక చర్యలు చేపట్టిన సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరుకాలేకపోతున్నారని ఇందుకు సంబంధించిన పూర్తి బాధ్యతలు అధికారులకు అప్పజెప్పడం జరిగిందని ప్రత్యేకంగా అన్ని విషయాలు సీఐ కృష్ణయ్య యాదవ్‌కు చరవాణి ద్వారా వివరించినట్లు గణేష్ ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరు శీనయ్య తెలిపారు. కావునా పోలీసులతోపాటు అన్ని శాఖల అధికారులు తమకు సహకరించాలని టంగుటూరు శీనయ్య కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మల్లారెడ్డి, టీచర్ నాగరాజు, లాయర్ నాగేంద్రారెడ్డి, ఆర్ఐ రాఘవేంద్ర, విద్యుత్ ఏఈ నాగశ్రీనివాసులు, పంచాయతీరాజ్ అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతిరైతు ఈకేవైసీ చేయించుకోండి

**కొత్తపల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** పంటనమోదు చేయించుకున్న ప్రతిరైతు తప్పకుండా ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె మహేష్ మంగళవారం తెలిపారు. మండలంలో అన్ని గ్రామాల్లో ఖరీఫ్ సీజన్‌లో వివిధ రకాల పంటలను సాగుచేసుకొని పంట నమోదు చేయించుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఈనెల 15లోపు ఈకేవైసీ చేయించుకోవాలని చెప్పారు. ఈకేవైసీ చేయించుకుంటే పంట నమోదు చేయించుకున్నట్లని, ప్రభుత్వ పథకాలు కూడ వారికే వర్తిస్తాయని పేర్కొన్నారు. ప్రతిరైతు వారి ఆధార్‌కార్డుతో రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను అందేలా కృషిచేస్తాం

**కొత్తపల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** అర్హులైన గిరిజనులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందించేందుకు కృషిచేస్తామని ఎంపీడీఓ మేరి సూచించారు. మంగళవారం మండలంలోని పాలెం చెరువు గిరిజన గూడెంలో ప్రధాన మంత్రి జనజాతి అదివాసి న్యాయమహా అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అందించేందుకు కృసిచేస్తామన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుకొని గిరిజనులు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ది చెందాలన్నారు. వ్యవసాయం, వ్యాపారం లాంటి వాటి వైపు మొగ్గుచూపి గిరిజనులు వృద్ధిలోకి రావాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మశమ్మ, డా.మహమ్మద్‌బేగ్, పంచాయితీ కార్యదర్శి చాందిని, సచివాలయ సిబ్బంది, గిరిజనులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం అందించేందుకు కృషి

**కొత్తపల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**

ఎడతెరిపి లేని వర్షాల కారణంగా ఇళ్లు దెబ్బతిన్న వారికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా చూస్తామని తహశీల్దార్ ఉమా రాణి మంగళవారం తెలిపారు. మండలంలోని అయా గ్రామాల్లో భారీ వర్షాలకు సుమారు 22 ఇళ్లు గోడలుపడిపోవడం, దెంతలు ఒరగడం, కొట్టాలు దెబ్బతినడం జరిగిందని వివరించారు. వాటి పూర్తి నివేదికలను గ్రామ రెవిన్యూ అధికారులతో సర్వేలు చేయించి ఉన్నతాధికారులకు పంపి నష్టపరిహారం అందించేందుకు కృషిచేస్తామని వెల్లడించారు.

## ప్రవేశ వెబ్ కౌన్సిలింగ్‌కు ధరఖాస్తు చేసుకోండి

**కర్నూలు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** నగరంలో డా.అబ్దుల్ హాక్ ఉర్దూ యూనివర్సిటిలో 2024-25 విద్యాసంవత్సరానికి ఎంబిఏ, ఎంసిఏ కోర్సుల్లో ప్రవేశం కొరకు ఏపీ ఐసెట్ 2024లో ఉత్తీర్ణులైన విద్యార్థులు రెండవ విడత వెబ్ కౌన్సిలింగ్ కోసం ఈనెల 4 నుంచి 7వ తేదిలోపు ధరఖాస్తు చేసుకోవాలని రిజిష్టర్ ప్రొఫెసర్ వి లోకనాథ మంగళవారం తెలిపారు. ఏపీ ఐసెట్2024లో ఉత్తీర్ణులైన విద్యార్థులు డా.అబ్దుల్ హాక్ ఉర్దూ యూనివర్సిటిలో ఎంబిఏ, ఎంసిఏ కోర్సుల్లో ప్రవేశానికి అర్హుల న్నారు. వెబ్ కౌన్సిలింగ్ కోసం విద్యార్థులు హెచ్‌టిటిపిఎస్‌://ఐసెట్-ఎస్‌సిహెచ్‌ఈ.ఏపీటిఅన్‌లైన్. ఇన్ వెబ్‌సైట్ నందు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే ఈనెల 9 నుంచి 14వ తేది వరకు వెబ్ అప్షన్స్ ఇచ్చుకోవాలని తెలిపారు. విద్యార్థులు వెబ్ అప్షన్‌లో డా.అబ్దుల్ హాక్ ఉర్దూ యూనివర్సిటి ఐసెట్ కౌన్సిలింగ్ కోడ్ "ఏహెచ్‌యుయు"ను ఎంపిక చేసుకోవాలని రిజిష్టర్ పేర్కొన్నారు. ఈనెల 17న సీట్ల కేటాయింపు జరుగుతుందని, 17వ తేది నుండి 21లోపు యూనివర్సిటి కళాశాలల్లో విద్యార్థులు రిపోర్టు చేయాల్సి ఉంటుందన్నారు. ఎంబిఏ, ఎంసిఏ కోర్సుల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ దరఖాస్తుకు అర్హులని రిజిష్టర్ ప్రొఫెసర్ వి లోకనాథ తెలిపారు.

## ఆశావర్కర్ల వేతనాలు పెంచాలి

**ఆదోని రూరల్,సెప్టెంబరు 3,ప్రభాతవార్త :** 2024 ఫిబ్రవరి 9న జరిగిన చర్చలో భాగంగా,ఒప్పందంలో భాగంగా ఆశావర్కర్ల వేతనాలు పెంచాలని సిఐటియు మండల కార్యదర్శి వీరారెడ్డి,ఉపాధ్యక్షులు తిక్కప్ప,ఆశావర్కర్ యూనియన్ మండల కార్యదర్శి లత,నాయకురాలు లావణ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దహరివాణం,పెద్దతుంబళం గ్రామాల్లో రాష్ట్రకమిటీ పిలుపుమేరకు ఆశావర్కర్ల సమస్యలపై పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశావర్కర్ల వేతనాలు పెంచాలని,రికార్డులు వెంటనే ఇవ్వాలని,రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. రాజేశ్వరి,సుకన్య,మల్లేశ్వరి,విశాలాక్షి,నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విరుద్ధం కారణంగా వక్ఫ్ చట్టాన్ని రద్దుచేయాలి

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**

రాజ్యాంగ విరుద్దంగా ఉన్న వక్ఫ్‌చట్టాన్ని రద్దుచేయాలని విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, రాష్ట్ర సహకార్యదర్శి ప్రాణేష్, కన్వీనర్ ప్రతాపరెడ్డి, కోశాధికారి సందడి మహేశ్వర్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు టిసి మద్దిలేటిలు పేర్కొన్నారు. విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర కర్నూలు ఆధ్వర్యంలో శ్రీవరసిద్ధి వినాయక స్వామి సమావేశం మందిరంలో వారు విలేఖరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పుదున్న వక్ఫ్‌బోర్డు చట్టం అనేక లొసగులతో కూడి ఉన్నదని గత కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఈబోర్డుకు పూర్తి స్వయం ప్రతిపత్తి కల్పించి ప్రభుత్వం యొక్క ఎటువంటి అజమాయిషి సంబంధిత బోర్డుపై లేకపోవడం వల్ల ఇష్టారాజ్యంగా సదరు బోర్డు దేశంలో అనేక మతస్థుల దేవాలయాల భూములను అక్రమించి వక్ఫ్‌భూములుగా మార్చేశార న్నారు. వక్ఫ్‌బోర్డు చట్టాన్ని సవరించడానికి కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని విశ్వహిందూ పరిషత్ సంతోషిస్తుందన్నారు. సదరు సవరణ చట్టం కోసం దేశంలోని హిందూ బంధువులు, కులసంఘాల, ధార్మిక, సామిజిక సంస్థల ప్రతినిధులు అందరు ప్రతిఒక్కరి పేరుతో సదరు విషయాన్ని జే పి సి కి మెయిల్ ద్వారా రిజిష్టర్ పోస్టు ద్వారా గానీ పంపాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రాంత కార్యాలయ సహప్రముఖ్ భూపాలాచారి, కర్నూలు జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్, సహకార్యదర్శి ఈపూరి నాగరాజు, కోశాధికారి శ్రీనివాసరెడ్డి, బజరంగ్ దళ్ జిల్లా సురక్షా ప్రముఖ్ శివ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎకరాకు రూ.30 వేలు నష్ట పరిహారం ఇవ్వాలి



**నందికొట్కూరు,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** భారీ వర్షాల వల్ల పంటలు నీట మునిగిన రైతులకు ఎకరాకు రూ.30 వేలు నష్ట పరిహారం చెల్లించాలని ఏపి రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ బి.శ్రీను వాసులు కు మరియు అ గ్రికల్చర్ ఎ.ఇ.ఓ. పార్వతమ్మ వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతు గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నియోజకవర్గంలో ఆరు మండలాలలో ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఎంతో కష్టపడి వేల రూపాయలు అప్పులు తెచ్చి మొక్కజొన్న,పత్తి, వరి , మిరప, కంది,కొర్ర,మినుము తదితర పంటలు చేతికి వచ్చే దశలో భారీ వర్షాలు పడడం వలన నీటిలో మునిగాయని కావున వెంటనే స్పంధించి నివేదికలు తయారు చేసి ఎకరాకు రూ.30 వేలు చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సోమన్న, బాస్కర్‌గౌడ్, రామక్రిష్ణ, శివన్న తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పంద జీవోలు వెంటనే ఇవ్వాలి

**నందికొట్కూరు,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆశ వర్కర్స్‌లకు విడుదల చేయాల్సిన ఒప్పంద జీవోలు తాత్కాలికంగా నిలుపుదల చేసిన వాటిని వెంటనే విడుదల చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం పి.హెచ్.సి.మెడికల్ ఆఫీసర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు 2024 ఫిబ్రవరి 9న ప్రభుత్వం ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జీవోలుమరియు సర్కులర్స్‌వెంటనే విడుదల చేయాలని అలాగే డిమాండ్లను పరిష్కారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.లక్ష్మిదేవి, నాగస్వాములమ్మ, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్యపై విచారణ



**దేవనకొండ,సెప్టెంబరు 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పి కోటకొండ గ్రామం నందు మునగాల గిడ్డయ్య అనే రైతు అధిక అప్పులు చేసి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈ విషయంపై గ్రామ పెద్దల సమక్షంలో మంగళవారం వారి కుటుంబంతో విచారించినట్లు మండల వ్యవసాయాధికారి సిహెచ్ సురేష్‌బాబు తెలిపారు. తదుపరి నివేదికను జిల్లా అధికారులకు పంపించడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే మండలంలో ఉన్న రైతులు ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ శేఖన్న,విహెచ్‌ఏ లింగేశ్వర్,గ్రామపెద్దలు,రైతులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ కార్యాలయానికి వాహనం కావాలి

**పత్తికొండ,సెప్టెంబరు 3,ప్రభాతవార్త**

పత్తికొండ ఐసిడిఎస్ కార్యాలయానికి అద్దె ప్రతిపాదికన వాహనం సమకూర్చుటకు అర్హులైన వారి నుండి కొటేషన్ కోరుతున్నామని సిడిపిఓ లలిత మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసక్తి గలవారు ఐసిడిఎస్ కార్యాలయం నందు కొటేషన్‌తో పాటు వాహనం ఆర్‌సి,డ్రైవింగ్ లైసెన్స్,ఫిట్‌నెస్ సర్టిఫికేట్,పొల్యూషన్ మరియు ఇన్సూరెన్స్ సర్టిఫికేట్లు జిరాక్స్ కాపీలను తీసుకురావాలని వివరించారు. ఈ నెల 6వ తేదీలోపు ఐసిడిఎస్ కార్యాలయంలో పైన తెలిపిన అన్ని సర్టిఫికేట్లను అందచేయాలన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో సిబ్బందిని సంప్రదించాలన్నారు.

## నేడు మండల ప్రత్యేక సర్వసభ్య సమావేశం

**నంద్యాల టెక్కె, 03 సెప్టెంబరు, ప్రభాతవార్త:** నంద్యాల మండల ప్రజాపరిషత్ కార్యాలయం (ఎంపీడీఓ)లో సెప్టెంబరు 4వ తేది బుధవారం ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సుగుణ శ్రీ తెలిపారు. ఎంపీపీ శెట్టి ప్రభాకర్ ఆధ్యక్షతన జరిగే సమావేశంలో ప్రత్యేక ఆహ్వానితులుగా మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీలతోపాటు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కో-ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, సంబంధిత శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు హాజరవుతారని, సమావేశానికి పూర్తి నివేదికలతో అధికారులు హాజరు కావాలని ఎంపీడీఓ ఆదేశించారు. సమావేశంలో గ్రామసభల్లో తీర్మానించిన అంశాలు, 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయింపుతో పాటు గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తదితర అంశాలపై చర్చించనట్లు ఎంపీడీఓ ప్రకటించారు.

## కష్టపడి కాకుండ ఇష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు

**- జనసేన ఐటి కోఆర్డినేటర్ రంజిత్**

**ఆలూరు,సెప్టెంబరు 3,ప్రభాతవార్త :** పాఠశాలలో చదువుతున్న విద్యార్థి,విద్యార్థినీలు కష్టపడి కాకుండ ఇష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని జనసేన ఐటి కోఆర్డినేటర్ రంజిత్,పాఠశాల హెచ్ఎం రాజమ్మలు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని కురుకుంద గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్బంగా జనసైనికుల ఆధ్వర్యంలో 200మంది విద్యార్థులకు రూ.25వేలు విలువ చేసే ప్లేట్లు,గ్లాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రంజిత్,రాజమ్మలు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థులు కూడా చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. విద్యార్థులు కూడా కష్టపడి చదివి పాఠశాల,కన్న తల్లిదండ్రులు,గురువులకు పేరుప్రతిష్టలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు చత్రపతి,శ్రీనివాసులు,వీరేష్,రాముడు,ఉపాధ్యాయురాలు గౌతమి, మౌనిక,దానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తుగ్గలి ఎస్ఐను కలిసిన టిడిపి నాయకులు



**తుగ్గలి,సెప్టెంబరు 3,ప్రభాతవార్త :** తుగ్గలి పోలీస్‌స్టేషన్‌లో నూతన ఎస్ఐగా భాధ్యతలు చేపట్టిన ఎస్ఐ కృష్ణమూర్తిని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఎద్దులదొడ్డి శ్రీనివాసులు, సర్పంచ్ విజయ్‌తో పాటు మరింత మంది టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకుని ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం ఎస్ఐని పూలమాల వేసి శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఎస్ఐకు అభినందనలు తెలిపిన వారిలో రాతన మైరాముడు,డాక్టర్ చంద్ర,హేమాద్రి నాయుడు, దేవేంద్ర,లాలు,మారెళ్ల మహేంద్రతో పాటు మరింతమంది ఉన్నారు.

## ఆశవర్కర్లకు వేతనాలు పెంచాలి

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరెడ్డి**

**పగిడ్యాల, సెప్టెంబరు 3,ప్రభాతవార్త :** ఆశవర్కర్లకు వేతనాలు పెంచాలనీ 2024 ఫిబ్రవరి 9వతేదీన ప్రభుత్వం ఏపి ఆశవర్కర్స్‌యూనియన్ రాష్ట్రప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో కుదిరిన ఇప్పందాల జీవో , సర్కులర్స్ వెంటనే విడుదల చేయాలనీ కోరుతూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆశవర్కర్స్‌పగిడ్యాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆశవర్కర్స్‌యూనియన్ నాయకురాలు లక్ష్మి, శోభారాణి అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కె.భాస్కరెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆశవర్కర్స్‌కు సంబంధించిన ఒప్పందం జీవోలు తాత్కాలికంగా విడుదల చేయాలన్నారు. పనిభారంతో అల్లాడుతున్న ఆశవర్కర్స్ సమస్యలపై సార్వత్రిక ఎన్నికల రిత్యా మీటింగ్ జరగలేదన్నారు. ఫీల్డు వర్క్‌సెంటర్ వర్క్‌అదనపు పనులు పనిచేయని సెల్‌ఫోన్లతో తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారన్నారు. ఒక గంట పర్మిషన్‌కావాలన్నా ఒకరోజు సెలవు కావాలంటే అధికారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసివస్తుందన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి జిల్లా లో జాయింట్‌మీటింగ్స్‌ఏర్పాటు చేయాలనీ, ఒప్పందం జీవోలను వెంటనే విడుదల చేయాలనీ 60సంవత్సరాలు నిండిన ఆశలను రిటైర్మెంట్ ను జీవోలు విడుదలయ్యేవరకు ఆపాలి, రికార్డులు వెంటనే ఇవ్వాలన్నారు. అనంతరం ఆశవర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి మోహన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆశవర్కర్స్‌యూనియన్ నాయకులు స్వప్న, మహేశ్వరబాయి,మార్తమ్మ, పార్వతమ్మ, గోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఒక్కో కుటుంబానికి రూ.2లక్షల చెక్కు అందజేత



**దేవనకొండ,సెప్టెంబరు 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని నేలతలమరి గ్రామానికి చెందిన చంద్రప్ప, చెల్లెలచెలిమిల గ్రామానికి చెందిన రంగ స్వామి ఇద్దరు గత కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం జరిగింది. ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలో సభ్యత్వం కలిగి ఉండడంతో జీవిత భీమా కింద ఒక్కొక్కరికి రూ.2లక్షలు భీమా చెక్కును కెడిడిసిబి బ్యాంకు చీఫ్ మేనేజర్ శ్రీనివాసులు,సొసైటీ సిఈఓ రహంతుల్లా,టిడిపి మండల కన్వినర్ విజయభాస్కర్‌గౌడ్‌ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమా చేసుకుంటే ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి భీమా ధీమాగా నిలుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్‌గౌడ్,వెంకటరాముడు తదితరులున్నారు.

# మొలకెత్తిన మినుము పంట...!

**- భారీ వర్షం, తుఫాన్ ధాటికి దెబ్బతిన్న మినుము పంట**
**- ప్రభుత్వమే తమను ఆదుకోవాలి : రైతన్నలు**





**గడివేముల, సెప్టెంబర్03, ప్రభాతవార్త;** మండలంలోని గడిగరేవుల గ్రామంలో గత మూడు రోజుల నుంచి కురుస్తున్న ఎడతెరిపి లేని అధిక వర్షం, తుఫాన్ కారణంగా దాదాపుగా కోత దశకు వచ్చిన మినుము పంటలో మొలకలు రావడం జరిగిందని, తమకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు. గడిగరేవుల గ్రామంలో దాదాపు 500 ఎకరాలపై మాటనే మినుము పంట సాగు చేస్తున్నారని, కోత దశకు చేరుకున్న సమయంలోభారీ వర్షం, తుఫాన్ రావడంతో ఒక్కసారిగా మినుము పంటలో మొలకలు వచ్చాయని, శ్రమించి పండించిన పట కోత దశలో ఇలా తుఫాను దెబ్బకు మొలకలు రావడంతో రైతన్నలు లబోదిబోమంటున్నారు. అధికారులు తక్షణమే మొలకెత్తిన మినుము పంటను పరిశీలించి తమకు తగిన న్యాయం చేయాలని, వెంటనే ప్రభుత్వం తమకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతన్నలు వాపోయారు. గడిగరేవుల గ్రామ రైతు రాచమల్లు గోపాలయ్య మాట్లాడుతూ తాను 20 ఎకరాల్లో మినుము పంటను సాగుచేశానని, పంట కోతకు వచ్చే సమయంలో భారీ వర ం, తుఫాన్ కారనంగా చేలో ఉన్న పంటపైనే మొలకలు రావడంతో తమకు తీవ్రంగా నష్టం వాటిల్లిందన్నారు. తాను సాగు చేసుకుంటున్న 20 ఎకరాల్లో దాదాపుగా మినుము పంట వేయడానికి ఎకరానికి రూ.30 వేలు ఖర్చు అయ్యిందని, 20 ఎకరాలకుగానూ రూ.6 లక్షలు పైగానే పెట్టుబడి పెట్టామని, ఇప్పుడు మినుము పంట మొలకలు రావడంతో పూర్తిస్థాయిలో నష్టం వాటిల్లుతుందన్నారు. తక్షనమే అధికారులు స్పందించి తమను ఆదుకోవాలని కోరారు.

# ప్రతి రూపాయి అభివృద్ధికి వాడుతా- ఎమ్మెల్యే

## చేప్పిన హామిలు తుంగలో తోక్కిన వైసీపి-ఎమ్మెల్యే బివి



**ఎమ్మిగనూరు. సెప్టెంబర్03 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు అభివృద్ధికి ప్రతిరూపాయిని వృదా కాకుండా వినియేగించి అభివృద్ధి చేసి చూపిస్తాను అని శాసనసభ్యులు డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మునిసిపల్ కార్యలయంలో విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెచ్చిన పథకాలకు వారు పేర్లు పెట్టుకోని చేస్తున్న వ్యవహారిని చూస్తే మేము పుట్టించిన పిల్లలకు వారు పేరు పెట్టినట్లు ఉందని ఎద్దేవ చేశారు. నిరుపేదలు బిసిలకు ప్రభుత్వ జీవో ప్రాకారం ప్రతి ఒక్కరికి 100 యూనిట్లు ఉన్న వారికి ఉచితంగా కరెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు, కావున వాటిని నీరుపేదలు వినియెగించుకోవాలన్నారు.నాత ండ్రి కల 24 గంటలు త్రాగునీటి సౌకర్యలను అందించడమేని గతంలో కూడా త్రాగునీటి కోరకు 2014 నుండి మంజూరు చేసుకోన్నా146 కోట్లుతో తెచ్చిన ప్రాజెక్టను వారు మేము తెచ్చమనికోవడం సిగ్గుచేటన్నారు. తెచ్చిన ప్రాజెక్టను పనులు చేసుకోలేక గాజులదిన్నే ప్రాజెక్టుకు రివర్స్ టెండర్తో ఒక్క అడుగు పెచ్చి ప్రయేజనం లేకుండా చేశారు. మేము చేయని పనులును వారు చేశారు అని అంటున్నారు, కాని వారు మేము చేసిన పనులును వారు పేర్లు పెట్టుకోట్టున్నారు. గతంలో యూజిడిని వారు తీసుకోని రావడం జరిగింది ఇంత వరకు వాళ్ల పది సంవత్స రాలు అధికారంలో ఉన్న వాటిని పూర్తి చేయలేకపోయారు.ఎమ్మిగనూరు అభివృద్ధికి వాళ్ల చేసిది ఎమిలేదని గతంలో సిఎం పోగ్రంలో ఎమ్మెల్యే అడిగింది తెర్నకల్ బ్రిడ్జిని అడిగి వాటిని కూడా అంతంతమాత్రమే వదిలేశారున్నారు. పోయిన ప్రాజెక్టను తీసుకోని వస్తాను సిఎం నారచంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పనులును పూర్తి చేస్తాన్నారు.

# డ్రగ్స్ స్టోర్స్ రిజిస్టర్‌ను ప్రాపర్‌గా మెయింటైన్ చేయాలి



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** ఆసుపత్రిలోని అన్నివిభాగాలకు సంబంధించిన డ్రగ్స్ స్టోర్స్ రిజిస్టర్లను ప్రాపర్గా మెయింటైన్ చేయాలని సంబంధిత వార్డు ఇంచార్జీ హెడ్లను ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సి ప్రభాకర్రెడ్డి అదేశించారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన ధన్వంతర కాన్ఫరెన్స్ హాల్లో హెడ్ సిస్టర్స్ మరియు వార్డ్ ఇంచార్జీ హెడ్లతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ పేషెంట్స్కు సంబంధించి ప్రాపర్ ఇన్విస్టిగేషన్స్ మరియు ఎన్టీఆర్ వైద్యసేవ (ఆరోగ్యశ్రీ) క్లైమ్ కేసెస్ తదితర విషయాలపై సుదీర్ఘంగా చర్చించి అనంతరం ఆరోగ ్యశ్రీ కింద సప్లై అయ్యే మెడిసిన్ మరియు కన్స్యుమబుల్స్ సప్లయి అవుతున్నాయా లేదా అని అరాతీశారు. అనంతరం ఆరోగ్యశ్రీ కింద ఎన్టీఆర్ వైద్యసేవ పేషెంట్లకు అందుతున్నాయా లేదా అనే దానిపైన చర్చించారు. అసుపత్రిలోని అన్ని విభాగాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్పై త్వరలో అకస్మిక తనిఖీ చేస్తానని వారికి తెలిపారు. ఈకార్యక్రమానికి ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వర్రావు, డిప్యూటి సిఎస్ఆర్ఎంఓ డా.హేమనలిని, ఎఆర్ఎంఓ డా.వెంకటరమణ, స్టోర్ మెడికల్ ఆఫీసర్ డా.శారద, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-1 ఎస్.పి సావిత్రి బాయి, సీనియర్ అసిస్టెంట్ చిరంజీవి, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పగడ్బందీ చర్యలు- డీఎస్పీ



**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 3,ప్రభాతవార్త** గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ చర్యలు చేపట్టామని, అందరూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని అత్మకూరు డీఎస్పీ రామాంజనేయ నాయక్ కోరారు. మంగళవారం మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని కెసి కెనాల్ వద ్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల సూచనలకు అనుగునంగా గణేష్ మండపాల నిర్వాహకులు నడుచుకుని ప్రశాంతంగా నిమజ్జనం పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. శోభాయాత్రకు వెళ్లేమార్గంలో ఇతర శాఖల సమన్వయంతో ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. నిమజ్జనం సందర్భంగా డీజేలు, సౌండ్ సిస్టంలు,భాణాసంచా కాల్చడం వంటివి చేయరాదన్నారు. ముఖ ్యంగా యువకులు నిమజ్జన సమయంలో మద్యం సేవించి న ృత్యాలు చేస్తూ ఇతరులకు ఇబ్బంది కల్గించరాదన్నారు. చట్టాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలని, చట్టానికి లోబడి నడుచుకోవాలన్నారు. చట్టానికి విరుద్ధంగా ఎవ్వరైనా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక నిమజ్జనం శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసులకు సహకారం అందివ్వాలని కోరారు. ఈ సందర్భంగా సిఐ సుబ్రమణ్యం మాట్లాడుతూ జూపాడుబంగ్లా మండలంలోని వినాయ విగ్రహాలను ఈ నెల 7 వతేదిన, నందికోట్కూరు పట్టణంలో విగ్రహాలను ఈ 9 వతేదిన కెసి కెనాల్లో నిమజ్జనం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మినారాయణ, ఏఎస్ఐ జయంతి, సర్పంచ్ మోటు బాలయ్యలు పాల్గొన్నారు.

# ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలని



**నంద్యాల,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్తానిక పిఎస్సి మరియు కెవిఎస్సి ప్రభుత్వ గిగ్రీ కళాశాల నందు ఎనిమిది కంపెనీలలో పని చేయుటకు జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి ఎన్.ఎం.డి.ఫిరోజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ జాబ్ మేళా ఎనిమిది రకాల కంపెనీలు వచ్చాయని ఇక్కడికి వచ్చిన యువత అందరు మీ యొక్క క్వాలీఫికేషన్ బట్టి ఉద్యోగవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ఉద్యోగ మేళాలో 586 మంది పాల్గొనగా 196 మంది వివిధ కంపెనీలలో ఉద్యోగాలు సాధించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడి శ్రీధర్రెడ్డి, జిల్లా ఉపాధి కల్పనాధికారి సోమ శివారెడ్డి, జిల్లా నైపుణ్యాధికారి ప్రతాపరెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శైలజారాణి, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి అధికారి ప్లేస్ మెంట్ ఆఫీసర్ సుబ్బన్న, సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి నుండి భారీగా బిజెపిలోకి చేరిక

**- సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి**



**ఆదోని రూరల్,సెప్టెంబరు 3,ప్రభాతవార్త** మండల పరిధిలోని కపటి గ్రామం నుండి బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బి ఉపారాజు సమక్షంలో మంగళవారం కపటి గ్రామ వైసిపి మాజీ సర్పంచ్ బిలేకల్ రాజు మరియు వెంకటస్వామి,హనుమేష్ ప్రస్తుత గ్రామ విద్యాకమిటీ ఛైర్మన్ రవి ఆధ్వర్యంలో సుమారు 200 కుటుంబాలు భారతీయ జనతా పార్టీలోకి చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్థసారథి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బిలేకల్ రాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ప్రజా శ్రేయస్సు కోసం తీసుకునే నిర్ణయాలకు ఆకర్షితులై కపటి గ్రామ అభివృద్ధి కోసం బిజెపి పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. ఇకనుండి బిజెపి పార్టీ సిద్ధాంతాలను అనుసరిస్తామని వారు వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే పార్థసారథిని గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పంపాపతి,బిజెపి నాయకులు వెంకటస్వామి,ప్రస్తుత విద్యాకమిటీ ఛైర్మన్ రవి,రాఘవేంద్ర,రాజబాబు,వీరేష్,కైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అతిసారాను అదుపులోకి తెస్తాం



**పాములపాడు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** పాములపాడు మండలం వేంపెంట గ్రామంలో అతిసారాను అదుపులోకి తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు జిల్లా వైద్యాధికారి వెంకటరమణ స్పష్టం చేశారు. మంగళవారం గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏపీ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టరు ఓర్సు రామసుబ్బయ్యతో కలిసి ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ మనోహర్ గ్రామంలో తాగునీటి సరఫరాను ఓహెచ్ఆర్ ట్యాంకుల ద్వారానే సరఫరా చేస్తామన్నారు. గ్రామంలో కలుషిత నీటి వల్లనే అతిసారా ప్రబలిందని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రతి ఇంటికి క్లోరినేషన్ వాటర్ను సరఫరా చేస్తామని, మసీదు వద్ద ఉన్న బోరు వాటర్ను కాలనీ వాసులు తాగవద్దని వారు కూడ ఇవి మాత్రమే ఉపయోగించాలని సూచించారు. గ్రామంలో మినరల్ వాటర్ మాత్రమే తాగాలని ప్రజలకు తెలియజేశారు. అంతేకాకుండా పారిశుద్యం పనులు చేపడుతున్నట్లు వివరించారు. వీరి వెంట వైద్యులు గులాబ్షా, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ విద్యాసాగర్, ఏఈ అనిల్, ఆర్డబ్ల్యుఎస్ సిబ్బంది ప్రసాద్, రంగస్వామిలు పాల్గొన్నారు.

# మల్లికార్జున కుటుంబానికి అండగా ఉంటాం..!

**- టిడిపి ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు**



**ఆదోని,సెప్టెంబరు 3,ప్రభాతవార్త** మండల పరిధిలోని బల్లేకల్ గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు, మాజీ ఎంపిటిసి మల్లికార్జున కుటుంబానికి అండగా ఉంటామని టిడిపి ఇంచార్ ్జ,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అన్నారు. మంగళవారం తెదేపా నాయకుడు,మాజీ ఎంపిటిసి మల్లికార్జున మృతిచెందడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్ ్జ మీనాక్షినాయుడు ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మాజీ ఎంపిటిసి మల్లికార్జున మృతి భాదాకరమని తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు వారి కుటుంబానికి అండగా ఉంటుందని మీనాక్షినాయుడు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఆంధ్రా-కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి..

**- అక్రమ మద్యం,గంజాయిపై ఉక్కుపాదం : డిఐజి కోయ ప్రవీణ్**



**ఆలూరు,సెప్టెంబరు 3,ప్రభాతవార్త** ఆంధ్రా-కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిఐజి కోయ ప్రవీణ్ అన్నారు. మంగళవారం ఆలూరు నియోజకవర్గంలోని హాలహర్వి మండలం ఆంధ్ర-కర్ణాటక సరిహద్దు క్షేత్రగుడి చెక్పోస్టును డిఐజి కోయ ప్రవీణ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఐజి కోయ ప్రవీణ్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం నుండి ఆలూరు, హొళగుంద, హాలహర్వి మండలాల సరిహద్దు ప్రాంతాల నుండి అక్రమంగా మద్యం,గంజాయి తదితర మత్తు పదార్థాలు సరఫరా చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. చెక్పోస్టులో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది కర్ణాటక నుండి ఆంధ్రాకు వచ్చే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అనంతరం ఆలూరు పోలీస్స్టేషన్లో రికార్డులను పరిశీలించారు. వివిధ కేసులలో పోలీస్స్టేషన్కు వచ్చే వారికి చట్టప్రకారం న్యాయం చేయాలని ఆదేశించారు. ఈయనతో పాటు పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య,ఆలూరు సిఐ శ్రీనివాసనాయక్,ఎస్ఐ వెంకట నరసింహులు,సిబ్బంది పాల్గొన్నారు.

# సరిహద్దుల్లో నిఘా పెంచాలి ; డీఐజీ

**- క్షేత్రగుడి చెక్‌పోస్టును పరిశీలించిన కర్నూలు రేంజ్ డీఐజీ ప్రవీణ్**



**హాలహర్వి, సెప్టెంబర్03, ప్రభాతవార్త;** సరిహద్దుల్లో నిఘా పెంచాలని కర్నూలు రేంజ్ డీఐజీ ప్రవీణ్ అన్నారు. మంగళవారం మండలకేంద్రమైన హాలహర్వి సమీపంలో ఉండే క్షేత్రగుడి చెక్పోస్టును పరిశీలించారు. కర్నాటక సరిహద్దుల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నాటక సరిహద్దులో ఉండే చెక్పోస్టులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ముఖ్యంగా కర్నాటక మద్యం, ఇసుక అక్రమ రవాణా తదితర అక్రమ రవాణాలపై ప్రత్యేక దృష్టి సారించి అక్రమ రవాణాను అరికట్టాలని పోలీసులను ఆదేశించారు. అలాగే గ్రామాల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఈయన వెంట పత్తికొండ డీయస్పీ వెంకటరామయ్య, ఆలూరు సీఐ శ్రీనివాస్నాయక్, హాలహర్వి ఎస్ఐ చంద్ర ఉన్నారు.

# ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి



**ఎమ్మిగనూరు. సెప్టెంబర్03 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు నియెజికవర్గ పరిధిలో వినాయక ఉత్స వాలు ప్రశాంతంగా జరుపుకోవాలని శాసనసభ్యులు డాక్టర బివి జయనాగేశ్వర రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మునిసిపల్ కౌన్సిల్ హల్ నందు వినాయక కమిటి సభ్యులు తదితర మత పెద్దలు పాల్గోన్నారు, ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గోన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా ఎమ్మిగనూరు ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు, ఎప్పటిలాగే ప్రతిసంవత్స రం జరిగే వినాయక ఉత్స వాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ముఖ్యంగా ఎలాంటి అవచనీయ సంఘటనలు జరగకుండా వినాయక కమిటి సభ్యులు చూసుకోవాలని అలగే మునిసిపల్ అధికారులు వినాయక మండలపాల దగ్గర పరిశుభ్రంగా ఉంచాలన్నారు, మూడు మండల్లలా పోలిస్ వారు ప్రత్యేక ఏర్పటు చేసుకోని ఎలాంటి అవచనీయ సంఘటనలు జరగకుండా మూడు రోజుల పాటు జరిగే ఉత్స వాలను పట్టిష్ట బద్రతతో ఏర్పటు చేయాలన్నారు, ఈకార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, మూడు మండలాల్ల పోలిసు అధికారులు,ఎలక్ట్రికల్,ఫైర్ అధికారి,ఎల్ఎల్సి అధికారలు తదితర శాఖాల అధికారలు, మండలపాల కమిటి సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

# జిల్లా కలెక్టరును మర్యాదపూర్వకంగా కలిసిన ఆదోని సబ్ కలెక్టరు

**కర్నూలు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** ఆదోని నూతన సబ్ కలెక్టర్గా నియమితులైన మౌర్య భరద్వాజ్ కర్నూలు జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషాను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి అభినందనలు తెలిపారు.



# రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలో విజేతను అభినందించిన జిల్లా ఎస్పీ

**నంద్యాల,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో బంగారు పతకం సాధించిన షేక్ ఫర్హతుల్లా ను జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా అభినందించారు. ఆగష్టు 31న మరియు సెప్టెంబర్ 1వ తేదీలలో తిరుపతిలోని సంస్కృత సెంట్రల్ యూనివర్సిటి ఆవరణంలో జరిగినటువంటి రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో భాగంగా నంద్యాల త్రీటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న షేక్ ఫర్హాతుల్లా బంగారు పథకం సాధించాడు. బంగారు పతకం సాధించడంతో పాటు వచ్చే నెల 17 నుండి 20వ తేదీ వరకు పాండిచ్చేరిలో జరగబోవు జాతీయస్థాయి తైక్వాండో పోటీలలో పథకాలు సాధించి రాష్ట్రానికి మరియు జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసకురావాలని ఎస్పీ అభినంధించారు. ఈ కార్యక్రమంలో త్రీటౌన్ సి.ఐ. సూర్యమౌళి పాల్గొన్నారు.




# 4న గణేష్ నిమజ్జన మహోత్సవ ఏర్పాట్లపై సమావేశం

**నంద్యాల,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో గణేష్ నిమజ్జన మహోత్సవ ఏర్పాట్లపై సమావేశం నిర్వహిస్తున్నట్లుగా ఆర్డీఓ మల్లికార్జునరెడ్డి ఒ ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 11న స్తానిక చిన్న చెరువు కట్ట వద్ద ఉన్న వినాయక ఘాట్లో గణేష్ నిమజ్జన మహోత్సవ కేంద్ర సమితి సభ్యులు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహిస్తున్నట్లుగా ఆర్డీఓ తెలిపారు.ఈ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న గణేష్ ఉత్స వ కేంద్ర సమితి కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొని సలహాలు, సూచనలు ఇచ్చి విజయవంతానికి సహకరించాలని ఆర్డీఓ తెలిపారు.

# పాఠశాలనా- ఎరువుల దుఖాణమా..!?



**నంద్యాల, సెప్టెంబరు 3,ప్రభాతవార్తప్రతినిది:** అందరికి ఉచిత విద్యను అ ందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి పాఠశాలలు నిర్మాణము చేస్తుంది చాలా చోట్ల నేటికి గదుల కొరత ఉంది.కాని ఏకంగా పాఠశాల గదులనే ఏకంగా ఎరువుల దుఖాణంగా మార్చిన ఘటన రసూల్పేటో చోటు చేసుకుంది. వివరాలోకి వెళ్లితే పాణ్యం నియోజక వర్గాంలో ఉన్న రసూల్పేట పాఠశాల్లో రేషన్ బియ ్యము దాచారని సమాచారము వచ్చింది దీనితో పాత్రికేయులు అక్కడికి చేరుకోగా అదే సమయంలో జిల్లా ఉపవిద్యాశాఖాదికారి కూడా అక్కడకు చేరుకున్నారు. దీనితో అయనను ప్రశ్నిస్తే అవి రేషన్ బియ్యం కాదని రసాయన ఎరువుల బస్తాలని డిప్యూటి డిఈఓ సమాదానము ఇవ్వడము జరిగింది. అంటే పాఠశాల గదులు ఎరువుల గోడౌన్గా మార్చారని అయన చెప్పడము జరిగింది.అంటే అక్కడ గుదులో విద్యార్థుల బదులుగా ఎరువుల బసా ్తలు నిల్వ ఉన్నా అక్కడున్న ప్రదానోపాధ్యాయుడు , సాఓత్తు ఉపవిద్యావాఖాదికారి చూస్తుండము ఎంత వరకుసమంజసమో విద్యాశాఖ మంత్రినారా లోకేష్కు తెలియాలి. ఈవిషయంపై ప్రదానోపాధ్యాయుడు కూడా తాను 7సంవత్స రాల నుండి ఇక్కడ ప్రదానోపాధ్యయుడుగా పని చేస్తున్నాను.గతంలో ఇక్కడున్న ఉపాధ్యాయుడు తాళాలు ఇచ్చారు కాని దానిని నేను ఎపుడు తెరువ లేదిని ఎవరు తెరువమని చెప్పాలేదిన చెప్పడము ఇక్కడ కొసమెరుపు?ఇంతకి అ ఎరువులు బస్తాలు ఎవరివి. ఎంత కాలంనుండి అక్కడున్నాయి.తాళాలు హెచ్యం వద్ద ఉంటే గది తాళంతీయరా? తీయాలంటే తాళం ప్రదానోపాద్యాయుని వద్ద ఉన్నాయి కాని అయన నన్ను తాళం ఇవ్వమని ఎరవు అడుగ లేదంటున్నారు. అవి ఎరువుల బస్తాలలేనా? అయితే వాటిని ఎందుకు వాడరు. వాడాలంటే తాళాలు కావాలి. అంటే బస్తాలు పెట్టిన వ్యక్తుల దగ ్గర మరో తాళాలు ఉన్నాయా? లేక అక్కడున్న విషయం తెలిసి అయన చెప్పడము లేదా? అ దేవుడికే ఎరుక?చూద్దాం ఏమి చేస్తారో?